APTEL/2023/88044

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 54 | ఎడిటర్ : ఎం. రమేష్ | గురువారం, సెప్టెంబర్ 12, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## వరద బాధితులందరినీ ఆదుకుంటాం



### 17లోగా అందరికీ పరిహారం అందచేస్తాం
### ఒకరో కుటుంబానికి పదివేల పరిహారం అందిస్తాం
### పంట నష్టం కింద హెక్టార్‌కు 25వేల అందచేస్తాం
### వరద ప్రాంతాల్లో పర్యటించిన సిఎం చంద్రబాబు

కాకినాడ,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):

వరదల వల్ల దెబ్బతిన్న ప్రతి ఒక్కరిని ఆదుకుంటామని, ఈ నెల 17వ తేదీలోపు బాధితులకు పరిహారం అందిస్తామని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి 10 వేలు ఆర్థిక సాయం చేస్తామని, బట్టలు కూడా ఇస్తామని ప్రకటించారు. పంట నష్టం జరిగిన ప్రాంతాల్లో హెక్టార్‌కు రూ.25 వేలు నష్ట పరిహారం ఇస్తామన్నారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం కొత్త ఇల్లు కట్టి ఇస్తుందన్నారు. కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారు. కిర్లంపూడి మండలం రాజుపాలెం సచివాలయం దగ్గర గ్రామస్థులతో సీఎం మాట్లాడారు. ఏలేరు వరద ముంపు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏలేరుపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలు చేస్తున్నారని.. వరద బాధితులను ఎంత వరకు ఆదుకోగలమో అంతవరకు ఆదుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. ఏలేరుకి 47 వేలు క్యూసెక్కుల నీళ్లు ఒక్క సారిగా వచ్చాయన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఈ ఇబ్బందులు వచ్చాయని, ఇచ్చిన డబ్బులు ఖర్చు పెట్టలేదని సీఎం మండిపడ్డారు. ఏలేరు కాలువ ఆధునికీకరణ బాధ్యత ఎన్డీఏ ప్రభుత్వానిదని ఆయన హామీ ఇచ్చారు. 65 వేలు హెక్టార్లలో పంట నష్టం జరిగిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. పనికిమాలిన వ్యక్తి రాష్ట్రంలో ప్రతి పక్షంలో ఉన్నాడని ఆయన విమర్శించారు. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు రెండు సీట్లు ఇచ్చారని వ్యాఖ్యానించారు. ప్రకాశం బ్యారేజ్‌ను కూల్చడానికి ప్రయత్నం చేశాడని, రెండున్నర లక్షల కుటుంబాలకు అన్యాయము చేశారంటూ ఆరోపించారు. ఇబ్బందులు ఉంటే చెప్పాలని కరెక్ట్ చేసుకుంటామని ప్రజలకు సూచించారు. త్వరలో ఒక యాప్ వస్తుంది.. మీ ఇబ్బందులు ఉంటే మాకు చెప్పండి అంటూ తెలిపారు.

## 25వరకు కేజ్రీ కస్టడీ పొడిగింపు



న్యూఢిల్లీ,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):

అవినీతి కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జుడిషియల్ కస్టడీని సెప్టెంబర్ 25 వరకు ఢిల్లీ కోర్టు బుధవారం పొడిగించింది. ఇదే కేసులో ఆప్ నాయకుడు దుర్గేష్ పాఠక్‌కు బెయిల్ మంజూరు చేస్తూ ప్రత్యేక న్యాయమూర్తి కేవేరీ బవేజా ఉత్తర్వులు జారీచేశారు. కేజ్రీవాల్, పాఠక్, ఇతరులపై సిబిఐ దాఖలు చేసిన చార్జిషీట్‌ను స్టెప్టెంబర్ 3న పరిగణనలోకి తీసుకున్న ప్రత్యేక న్యాయమూర్తి ఈ నెల 11న కోర్టులో హాజరుకావాలని పాఠక్‌ను ఆదేశించారు. దీంతో బుధవారం కోర్టులో హాజరైన పాఠక్‌కు న్యాయమూర్తి బెయిల్ మంజూరు చేశారు.

## తెలుగు రాష్ట్రాల్లో వరదనష్టంపై నివేదిక

**నివేదికను అమిత్‌షాకు అందించిన శివరాజ్**

న్యూఢిల్లీ,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్) :

తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించారు. బుధవారం న్యూఢిల్లీలో వరద నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను హోం మంత్రి అమిత్ షాకు వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అందజేశారు. ఈ విషయాన్ని మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఎడ తెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో తెలుగు రాష్ట్రాల్లో వరద నీరు పోటెత్తింది. దీంతో తెలంగాణలోని ఉమ్మడి ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా అతలాకుతలమయ్యాయి. దీంతో ఆ యా జిల్లాలోని పలు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. పదుల సంఖ్యలో మరణాలు సంభవించాయి. వేలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. దాంతో వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నేపథ్యంలో ఆ యా రాష్ట్రాల్లోని ఆ యా జిల్లాల్లో ఇటీవల కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్వయంగా పర్యటించారు. ముంపు ప్రాంతాల్లో సైతం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలుగు రాష్టాల్లోని ముఖ్యమంత్రులతో కేంద్ర మంతి చౌహాన్ భేటీ అయ్యారు. వరద నష్టంపై ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి నివేదిక అందజేశారు. రోవైపు తెలుగు రాష్ట్రాల్లో వరద సాయం కింద రూ. 3,300 కోట్ల తక్షణ సాయన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ సాయాన్ని వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపింది. ఇంకోవైపు ఈ వరద విపత్తుపై తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ఉద్యోగ సంఘాలు సైతం స్పందించాయి. టాలీవుడ్ పరిశ్రమకు చెందిన పలువురు నటీనటులు సైతం భారీగా ఆర్థిక సాయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే.



## ఇంతటి అధ్వాన్న పాలన ఎప్పుడూ చూడలేదు

అక్రమ కేసులతో ఒక దళిత నేతను అరెస్ట్ చేశారు

జైలులో నందిగం సురేశ్‌ను పరామర్శించిన జగన్



## కరెంట్ షాక్‌తో ఇద్దరు దొంగల మృతి

మహబూబ్‌నగర్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):

దొంగతనానికి వచ్చి కరెంట్ షాక్ కొట్టి ఇద్దరు దొంగలు మృతి చెందారు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం బోయిన్‌పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రగతి సోలార్ ప్లాంట్లో తరచూ కేబుల్ దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో వాటిని అరికట్టేందుకు దాని యజమానులు రెండు విద్యుత్ షాక్ కంచెలు ఏర్పాటు చేశారు. అయితే దొంగలు మొదటి కంచె కట్ చేసి రెండో కంచె కట్ చేసే క్రమంలో కరంట్ షాక్ కొట్టి అక్కడిక్కడే మృతి చెందారు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

ప్రభుత్వం అప్రమత్తతో నష్ట నివారణ

వేగంగా తీసుకున్న చర్యలతో తగ్గిన ప్రాణనష్టం

కేంద్రబృందానికి వివరించిన సిఎస్ శాంతికుమారి

సచివాలయంలో ఫోటో ప్రదర్శన తిలకించిన కేంద్రబృందం

2



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ములుగులోనే జాతీయ గిరిజన వర్సిటీ

**రామప్ప దేవాలయానికి పెరగనున్న ప్రాధాన్యం**
**మంత్రి సీతక్క వెల్లడి**

**హైదరాబాద్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్) :**

ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉన్న ములుగులో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. రామప్ప దేవాలయానికి గొప్ప చరిత్ర ఉందని మంత్రి సీతక్క అన్నారు. ఇవాళ ఆమె మాట్లాడుతూ.. అందుకే ప్రపంచ వారసత్వ సంపదగా యునెస్కో గుర్తించిందని, తెలంగాణలో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఏకైక కట్టడం రామప్ప దేవాలయమన్నారు సీతక్క. అందుకే రామప్ప కీర్తిని చాటేలా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అన్ని శాఖలు సమన్వయంతో గడువులోపు పనులు పూర్తి చేయాలన్నారు. పనుల్లో అలసత్వం వహిస్తే చరిత్ర, ప్రజలు క్షమించరని, రామప్ప చుట్టుపక్కల ఎన్నో చారిత్రక ప్రాంతాలు, టూరిజం కేంద్రాలున్నాయన్నారు మంత్రి సీతక్క. లక్నవరం, బొగత, సమ్మక్క సారలమ్మ దేవాలయం వంటి ఎన్నో చారిత్రక ప్రాంతాలు ములుగులో ఉన్నాయని, అక్కడ కేంద్రీయ గిరిజ యూనివర్సిటీ కాబోతోందన్నారు మంత్రి సీతక్క. అందుకే రామప్ప చుట్టుపక్కల సహజత్వాన్ని కాపాడుకుంటూనే అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, రామప్ప వారసత్వ సంపద గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు ప్రపంచ దేశాలకు చాటి చెప్పే యజ్ఞం లో అన్ని శాఖలు భాగస్వామ్యం కావాలన్నారు మంత్రి సీతక్క. ఎక్కడ లోపల జరగకుండా అభివృద్ధి పనులు జరగాలని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి సమస్యలు ఎదురైనా నా దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. సీతక్క ఎల్లపుడూ అందుబాటులోనే ఉంటారని, మంత్రి హోదాల్లో వున్నంత మాత్రానా దూరం అయినట్లు కాదన్నారు మంత్రి సీతక్క. ఈ సమస్య వచ్చినా సంప్రదించ వచ్చని, రామప్ప దేవాలయంతో పాటు, రామప్ప చెరువు, ఆ చుట్టు పక్క ప్రాంతాల ను అభివృద్ధి చేసుకోవాలన్నారు. రామప్ప చెరువు, దేవాలయంకి ఆటంకం కలిగించే అభివృద్ధి పనులకు అనుమతులు ఇవ్వమన్నారు మంత్రి సీతక్క.

## జలవనరుల సంరక్షణపై రేవంత్‌కు అవగాహన

**రేవంత్‌తో భేటీ సంతోషంగా ఉంది: పవన్ కళ్యాణ్**

**హైదరాబాద్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం ఎంతో సంతోషంగా ఉందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, జల వనరుల సంరక్షణపై ఆయనకు స్పష్టమైన ఆలోచనా విధానాలు ఉన్నాయంటూ రేవంత్ రెడ్డిని పవన్ కొనియాడారు. ఇటీవల ఏపీ, తెలంగాణలో కురిసిన భారీ వర్షాలకు పవన్ కల్యాణ్ రెండు తెలుగు రాష్ట్రాలకు రూ.కోటి చొప్పున ప్రకటించారు. ఈ మేరకు బుధవారం ఉదయం వరద బాధితుల సహాయార్థం రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పవన్ కలిసి రూ.కోటి చెక్కును అందజేశారు. అనంతరం వారి భేటీపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. ప్రకృతి విపత్తు వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు. తెలంగాణలో వరద బాధితుల సహాయార్థం కోటి రూపాయలు సీఎంఆర్ఎఫ్ కింద అందజేసినట్లు చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి అప్యాయంగా స్వాగతించారని, ప్రజల కష్టాలు తీర్చేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ మేరకు వారు భేటీ అయిన ఫొటోలను ట్వీట్‌కు జత చేశారు.

## ఇంతటి అధ్వాన్న పాలన ఎప్పుడూ చూడలేదు

**గుంటూరు,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

ఎపిలో ఇంత దుర్మార్గ పాలన ఎన్నడూ లేదని.. చంద్రబాబు సర్కార్‌పై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. అక్రమ కేసులో అరెస్టై గుంటూరు జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను వైఎస్ జగన్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ.. అక్రమ కేసులతో ఒక దళిత నేతను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. చంద్రబాబు నిర్లక్ష్యంతో విజయవాడ అతలాకుతలం అయ్యింది. బాబు తప్పిదాలను డైవర్ట్ చేసేందుకే అక్రమ కేసులు అన్నారు. నాలుగేళ్ల క్రితం నాటి కేసును తెరపైకి తెచ్చారు. సిట్టింగ్ సీఎంను టీడీపీ నేత దారుణంగా దూషించాడు. సీఎంగా నన్ను దూషించినా బాబులా కక్ష సాధింపునకు దిగలేదు. 41 ఏ కింద నోటీసులు ఇచ్చి కోర్టులో ప్రవేశపెట్టాం' అని వైఎస్ జగన్ గుర్తు చేశారు. నాడు జరిగిన ఘటనలో నందిగం సురేష్ ఉన్నాడా?. సీసీ ఫుటేజ్‌లో ఎక్కడైనా నందిగం సురేష్ కనబడ్డాడా?. చంద్రబాబు తప్పుడు సాంప్రదాయానికి నాంది పలుకుతున్నావ్. మీ ప్రభుత్వం ఎల్లకాలం ఉండదు. ఇదే తప్పుడు సాంప్రదాయం ఒక సునామీ అవుతుంది. మీ నాయకులకు ఇదే గతి పడుతుంది.. ఇదే జైల్లో ఉంటారు. రెడ్‌బుక్ పెట్టుకోవడం ఏదో ఘనకార్యం కాదు. పాలన గాలికొదిలేసి రెడ్‌బుక్‌పైనే బాబు దృష్టి పెట్టాడు. ప్రజా సమస్యలపై దృష్టి లేదు.' అంటూ వైఎస్ జగన్ దుయ్యబట్టారు. తుపాను వస్తుందని ముందే చెప్పినా బాబు పట్టించుకోలేదు. తన ఇంటిని రక్షించుకునేందుకు విజయవాడను ముంచారు. బుడమేరు గేట్లు ఎత్తి విజయవాడను ముంచేశారు. చంద్రబాబు తప్పుడు పనికి 60 మందికిపైగా చనిపోయారు. 60 మందిని పొట్టను పెట్టుకున్న బాబుపై కేసు ఎందుకు పెట్టరు?. చంద్రబాబు బోట్ల రాజకీయం చేస్తున్నారు. బోట్లకు ఎవరి హయాంలో పర్మిషన్ వచ్చింది?. చంద్రబాబు గెలవగానే ఇదే బోట్లపై విజయోత్సవాలు చేశారు. బాబు, లోకేష్‌తో కలిసి బోటు ఓనర్ ఉషాద్రి ఫొటోలు దిగాడు. టీడీపీ హయాంలోనే ఈ బోట్లకు అనుమతి ఇచ్చారు. ఈ బోట్లన్నీ టీడీపీ నేతలకు చెందినవే. వాస్తవాలు వక్రీకరించి రాజకీయం చేస్తున్నారు. ప్రజలకు తోడుగా నిలవకుండా నేరాన్ని మాపై నెడుతున్నారు' అని వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ హామీలు.. ఇప్పుడు మోసమని తేలాయి. రాష్ట్రంలో పాలన ఉందా?. సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఇంటింటికి సేవలను నిలిపేశారు. ఈ ప్రభుత్వంలో రైతులకు ఎలాంటి సాయం లేదు. అమ్మఒడి పథకాన్ని గాలికొదిలేశారు. బడుల్లో తిండి తినలేక విద్యార్థులు ధర్నాలు చేస్తున్నారు. ఆసుపత్రుల్లో మందులు, నర్సుల కొరత ఉంది. మెడికల్ కాలేజీలను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

# వరదలతో రాష్ట్రంలో అపార నష్టం

**ప్రభుత్వం అప్రమత్తతో నష్ట నివారణ**
**వేగంగా తీసుకున్న చర్యలతో తగ్గిన ప్రాణనష్టం**
**కేంద్రబృందానికి వివరించిన సిఎస్ శాంతికుమారి**
**సచివాలయంలో ఫోటో ప్రదర్శన తిలకించిన కేంద్రబృందం**

**హైదరాబాద్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

ఇటీవలి వరదలకు తెలంగాణలోని పలు ప్రభావిత ప్రాంతాలలో సంభవించిన వరద నష్టాలను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కేంద్ర బృందానికి నివేదించారు. కల్నల్ కెపి సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల కేంద్ర బృందం బుధవారం సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో చర్చలు జరిపింది. రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా సంభవించిన అపారమైన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారుల బృందం రాష్ట్ర పర్యటనకు వచ్చింది. అతి తక్కువ సమయంలో వాతావరణ శాఖ అందించిన హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వేగంగా చర్యలు తీసుకోవడం వలన ప్రాణనష్టం తగ్గించగలిగామని సిఎస్ తెలియజేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు క్రమం తప్పకుండా పరిస్థితిని సమీక్షించి, వరద, పునరావాస, సహాయక చర్యలను పర్యవేక్షించారని సి.ఎస్ కేంద్ర బృందానికి తెలియ జేశారు. సహాయక చర్యలు చేపట్టేందుకు ఉపముఖ్యమంత్రితో పాటు మరో ఇద్దరు రాష్ట్ర మంత్రులు హుటాహుటిన ఖమ్మం చేరుకొని సహాయక కార్యక్రమాలను వేగవంతం చేశారని, ఆయా జిల్లాల్లో అధికార యంత్రాంగానికి వరద సహాయం, పునరావాస కార్యక్రమాలకు సంబంధించి నిధులు వెంటనే విడుదల చేశామని సి.ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరద ప్రభావిత ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను అందించడానికి వీలుగా మార్గదర్శకాలను ఉదారంగా రూపొందించాలని సి.ఎస్ కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యల్లో పాల్గొనేందుకు ఎన్‌డిఆర్ఎఫ్‌తో సమానంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు సి.ఎస్ తెలియజేశారు. ప్రత్యేక బృందాలకు శిక్షణ, ఇతర లాజిస్టిక్స్ ఏర్పాట్లలో ఔఆఓం మద్దతు కావాలని సి.ఎస్ కేంద్ర బృందాన్ని కోరారు. భారీ వర్షాల సమయంలో ఎయిర్ రెస్క్యూ ఆపరేషన్‌ల సమస్యను కూడా సీఎస్ ప్రస్తావించారు. ఈ సవాళ్లు ఎదుర్కోవడంలో కేంద్రం సహకారాన్ని కోరారు. ఏటూరునాగారం అటవీ ప్రాంతంలో 332 హెక్టార్ల విస్తీర్ణంలో భారీ చెట్లు కూలిన సంఘటనలను, పర్యావరణ విపత్తు సమస్యను కూడా సి.ఎస్ ప్రస్తావించారు. ఈ పర్యావరణ విపత్తుకు మూలకారణాన్ని తెలుసుకోవడానికి సమగ్ర అధ్యయనం చేయాలని కేంద్ర బృందం సి.ఎస్ కు సూచించింది. విపత్తు నిర్వహణ శాఖ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ వరదల కారణంగా సంభవించిన నష్టాలను, ఆపదలో ఉన్న ప్రజలకు తక్షణ సహాయం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషిని కేంద్ర బృందానికి వివరించారు. వరద నష్టం ప్రాథమిక అంచనాలు రూ.5,438 కోట్లుగా ఉన్నాయని, పూర్తిస్థాయి అంచనా పక్రియ ఇంకా కొనసాగుతోందని ఆయన తెలియజేశారు. వ్యవసాయం, రోడ్లు, భవనాలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, ఇంధనం, పశుసంవర్ధక, అటవీ శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర బృందాలకు జరిగిన నష్టాన్ని వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర బృందం పరిశీలించింది. ఆయా జిల్లాల్లో వర్షాల వల్ల జరిగిన అపార నష్టాన్ని వారికి ఈ ప్రదర్శనలో వివరించారు. వరద ప్రభావిత జిల్లాలైన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో కేంద్ర బృందాలు పర్యటించి వరదల్లో చిక్కుకున్న వారితో సంభాషించడంతోపాటు జిల్లా యంత్రాంగంతోనూ చర్చలు జరుపుతాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు కె రామకృష్ణారావు, వికాస్ రాజ్, అడిషనల్ డిజి మహేష్ భగవత్, డిజ్గి ÷ర్ సర్వీసెస్ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, పశుసంవర్ధక శాఖ ముఖ్యకార్యదర్శి సబ్యసాచి ఘోష్, హౌసింగ్ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ హనుమంత రావు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## రాహుల్ వ్యాఖ్యలపై సిక్కు సంఘాల ఆందోళన

**సిక్కులను అవమానించేలా రాహుల్ వ్యాఖ్యలు**
**వెంటనే క్షమాపణలు చెప్పాలని పలు సంఘాల డిమాండ్**
**రాహుల్ ఇంటికి ర్యాలీగా వెళ్లి ప్లకార్డులతో నిరసన**

**న్యూఢిల్లీ,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**



అమెరికాలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. మూడు రోజుల పర్యటనలో భాగంగా అమెరికాలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వివిధ సభల్లో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా భారతదేశంలో ప్రస్తుతం చోటు చేసుకున్న వివిధ పరిణామాలపై ఆయన ప్రసంగిస్తున్నారు. దేశంలో మత స్వేచ్ఛపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతుంది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై కొన్ని సిక్కు సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో గురువారం న్యూఢిల్లీలోని సోనియా గాంధీ నివాసం వద్ద సిక్కు సంఘాలు ఆందోళన చేపట్టాయి. తన వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని ఆ యా సంఘాలు డిమాండ్ చేశాయి.యూఎస్‌లోని జార్జి టౌన్ యూనివర్సిటీలో విద్యార్థులతో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. భారత్‌లో తలపాగాలు, కడియాలు ధరించేందుకు అనుమతి ఉందా? అని సందేహం వ్యక్తం చేశారు. గురు ద్వారాలను సందర్శించేందుకు అనుమతిస్తారా? అని ప్రశ్నించారు. ప్రస్తుతం దేశంలో ఇదే పోరాటం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఽాహుల్ గాంధీ చేసిన ఈ వ్యాఖ్యలపై పలు సిక్కు సంఘాలు మండిపడ్డాయి. అందులోభాగంగా బీజేపీకి అనుబంధంగా ఉన్న పలు సిక్కు సంఘాలు బుధవారం జన్‌పథ్ రోడ్డులోని సోనియా గాంధీ నివాసం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టాయి. ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను బద్దలు కొట్టేందుకు ఆందోళన కారులు ఈ సందర్భంగా ప్రయత్నించారు. వారి ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారు. ఇంకా రాహుల్ మాట్లాడుతూ..ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంక్ ఖాతాలను సీజ్ చేశారని తెలిపారు. బడా వ్యాపారులతో నరేంద్ర మోదీ కుమ్మక్కయ్యారని విమర్శించారు. ఎన్నికల వేళ.. కేంద్ర ఎన్నికల సంఘం సైతం ఇష్టారాజ్యంగా వ్యవహరించిందన్నారు. భారత్‌లో హక్కుల కోసం సంఘర్షణ కొనసాగుతుందని తెలిపారు. సిక్కులు తలపాగా ధరించే హక్కు సైతం లేదన్నారు. అమెరికా వేదికగా రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ మండిపడ్డింది. విదేశాల్లో భారత్ పరువు మంటకలుపుతున్నారంటూ రాహుల్ గాంధీపై ఆ పార్టీ అగ్రనేతలు నిప్పులు చెరిగిన సంగతి తెలిసిందే. రాహుల్ వ్యాఖ్యలు సిక్కు సమాజాన్ని అవమానించే విధంగా ఉన్నాయంటూ ఆ పార్టీ సిక్కు సెల్ సభ్యులు ఆరోపించారు. ఈ క్రమంలో ఢిల్లీలోని 10 జనపథ్‌లో ఉన్న రాహుల్ గాంధీ ఇంటిని వారు ముట్టడించారు. రాహుల్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి, నినాదాలు చేశారు. తొలుత విజ్ఞాన్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి రాహుల్ నివసిస్తున్న 10 జనపథ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ వారిని పోలీసులు అడ్డుకున్నారు. నిరసనకారులు, పోలీసులకు తోపులాట జరగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. 'రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. విదేశాల్లో ఆయన భారత్ పరువు తీస్తున్నారు. సిక్కుల తలపాగపై రాహుల్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావు' అని బీజేపీ నేత ఆర్‌పి సింగ్ అన్నారు. దేశంలో 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లకు కాంగ్రెస్సే బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేశారు.

## వరద గుప్పిట్లో గ్రామాలు

**పకృతి విలయం .. ఎటు చూసినా వరద నీరు**
**జన జీవనానికి అంతరాయం... పొంగి పొర్లుతున్న కాలువలు**
**కొన్నిచోట్ల పునరావాస కేంద్రాల ఏర్పాటు**





**పిఠాపురం సెప్టెంబర్ 11 పీపుల్స్ మోటివేషన్**

ఏలేరు రిజర్వాయర్ గండి పడటంతో గ్రామాలు జలమయంతో నిండిపోయాయి ఎటు చూసినా వరద నీరే భారీవర్షాలు కారణంగా ఎగువ నుండి వస్తున్న వరద నీరు ప్రాజెక్టుకు అంచనాలకు మించి వరద ప్రవాహం వస్తోంది అందులో కొన్ని గ్రామాలు నీటి మునిగిపోవడంతో ప్రజలు భయభ్రాంతులను చెందుతున్నారు. ఏలేరు రిజర్వాయర్ నుండి వస్తున్న వరద నీరు గ్రామాలకు వచ్చి ఇళ్లల్లోకి రోడ్డుపైకి చేరడంతో ప్రజలు ఏమి చేయని దుస్థితిలో ఉన్నారు. పిఠాపురం మండలం గొల్లప్రోలు మండలం కొత్తపల్లి మండలం గ్రామాలకు వరదనీరు రావడంతో జనజీవనానికి అంతరాయం కలిగింది. జములపల్లి ,భోగాపురం ,పిఠాపురం ,గొల్లప్రోలు ,చేబ్రోలు ,జములపల్లి ,కోలంక ,రాపర్తి రాయవరం , గోకివాడ, ఇసుక పల్లి నాగులపల్లి మాదాపురం కొండేవరం గ్రామం శివారు కాచివారిపాకలో వరద నీరు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కొన్ని గ్రామాల్లో అధికారులు పునరవాస కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఏమి చేసినప్పటికీ ప్రజలకు దడ ఎందుకంటే గంట గంటకు వరద నీరు పెరగడంతో ఏమి చేయలేని దుస్థితి. ఇళ్లల్లోకి నీరు చేరడంతో చిన్నపిల్లలు వృద్ధులు ఆందోళన చెందుతున్నారు.ప్రకృతి విలయం ఏమిటి భగవంతుడా అని ఆ భగవంతున్ని వరద నీరు తగ్గించాలని వేడుకుంటున్నారు. దీంతోపాటు పంట పొలాలులో వరద నీరు రావడంతో పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. వరి కాయగూర పంటలు అనేక రకాలైన పంటలు పూర్తిగా ఈ వరద తాకిటికి మునిగిపోయాయి. బుధవారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముంపు గురైన ప్రదేశాలలో పర్యటించారు. రైతులను ఆదుకుంటామని అదేవిధంగా ముంపుకు గురైన వారి అందరికీ ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. కొన్నిచోట్ల ప్రజలు ఉండడానికి పునరావాస కేంద్రాలు మరియు ఆహార పదార్థాలు అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నత అధికారులు నియోజవర్గం స్థాయి అధికారులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । సెప్టెంబర్ । 12 । 2024



# మొదటి వినాయకుని నిమజ్జనం చేసిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

వినాయక చవితి పండుగను పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో పెద్ద ఎత్తున వినాయక విగ్రహాలను ప్రజలు ఏర్పాటు చేశారు. బుధవారం వినాయక పండగ ఐదవ రోజు కావడంతో నిమజ్జనానికి సన్నద్ధమయ్యారు ఈ సందర్భంగా నంద్యాల స్థానిక చిన్న చెరువు నందు మొద టి విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ నిమర్జనం చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ... డప్పులు, మేళ తాళాలు, రంగులు, బాణాసంచా, గణపతి పప్పా మోరియా అంటూ నిమజ్జనానికి పయనమయ్యారని. నంద్యాల చిన్న చెరువులో వినాయక విగ్రహాల నిమజ్జనానికి పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారన్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు చెరువు కట్ట వెంబడి బారికేడ్లు ఏర్పాటు చేశారని. వినాయక విగ్రహాలను ప్రజలు వాహనాలలో చెరువు కట్ట వద్దకు తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ భాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిషా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, గణేష్ కేంద్ర కమిటీ సభ్యులు గంగిశెట్టి విజయ్ కుమార్, కౌన్సిలర్లు గంగిశెట్టి శ్రీధర్, శ్యామ్ సుందర్ లాల్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చెలం బాబు, నిమ్మకాయల సుధాకర్, మేడ మురళి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలను ఆదుకోవడంలో సీఎం చంద్రబాబు అనుభవజ్ఞుడు

వరద బాధితులకు 8 వేల నిత్యావసర కిట్లు పంపిణీ చేసిన మంత్రి టి.జి భరత్



**విజయవాడ, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఎలా ఆదుకోవాలో తెలిసిన అనుభవజ్ఞుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. విజయవాడలోని ఊర్మిళా నగర్‌లో వరద బాధితులకు మంత్రి టి.జి భరత్ నిత్యావసర సరుకుల కిట్లను పంపిణీ చేశారు. మంత్రి టి.జి భరత్ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలందరూ కలిసి 8 వేల నిత్యావసర కిట్లను విజయవాడకు తీసుకొచ్చారు. ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలు, నాయకులతో కలిసి వరద బాదితులకు నిత్యవసర సరుకుల కిట్లను మంత్రి అందజేశారు. వరద బాధితుల వద్దకు వెళ్లి టి.జి భరత్ మాట్లాడి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరుపున అన్నివిధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంచార్జీలందరూ కలిసి 80 లక్షలు విలువచేసే 8 వేల కిట్లను తయారు చేయించామన్నారు. ప్రతి కిట్‌లో 5 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో ఉప్మారవ్వ, కిలో గోదుమపిండి, కిలో నూనె, సర్ఫ్ ప్యాకెట్, సబ్బు, జీలకర్ర, ఆవాలు, చింతపండు ఉంటాయని తెలిపారు. విజయవాడలో వరదలు రావడం ఎంతో బాధాకరమని మంత్రి టి.జి భరత్ ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలను ఎలా రక్షించాలో సీఎం చంద్రబాబుకు బాగా తెలుసన్నారు. ఆయనకున్న అనుభవం వల్ల వరదల నుండి ప్రజలను త్వరగా బయటకు తీసుకొచ్చామన్నారు. వరదల సమయంలో కింది స్థాయి అధికారులు పనిచేస్తే చాలని ఆలోచించకుండా తానే స్వయంగా రంగంలోకి దిగి పరిస్థితులను పర్యవేక్షించిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని మంత్రి టి.జి భరత్ చెప్పారు. వరదల నుండి ప్రజలను రక్షించేందుకు చంద్రబాబు నాయుడు సైనికుడిలా పనిచేశారన్నారు. ప్రజల కోసం నిద్రాహారాలు పక్కనపెట్టి పనిచేసిన చంద్రబాబు నాయుడు లాంటి ముఖ్యమంత్రి దేశంలోనే ఎక్కడా లేరన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఉంటే వేలాది మంది ప్రాణాలు పోయేవి కావన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ప్రజలందరి ఆశీస్సులు ఆయనపై ఉండాలని మంత్రి టి.జి భరత్ అన్నారు. వైసీపీ నేతలు వరద బాధితులకు చేసిన సహాయం ఏమీ లేదన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించడమే వారి పని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బి.వి జయనాగేశ్వరరెడ్డి, కే.ఈ శ్యాంబాబు, బొగ్గుల దస్తగిరి, ఎమ్మెల్సీ బి.టి నాయుడు, కర్నూలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి, వీరభద్ర గౌడ్, నాగేశ్వర్ యాదవ్, తుగ్గలి నాగేంద్ర, కార్పొరేటర్ పరమేష్, కర్నూలు జిల్లా నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీ కెనాల్ భూమి ఆక్రమణకు గురి కావడం వాస్తవం





పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటాం..
కేసీ కెనాల్ ఏఈ జమాల్ వలి

**చెన్నూరు, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నూరు కేసీ కెనాల్ భూముల్లో అక్రమ కట్టడాలతో ఆక్రమణకు గురి కావడం వాస్తవమని పై అధికారులకు దృష్టికి తీసుకెళ్లి వారి నిర్ణయం మేరకు చర్యలు చేపడతామని కేసీ కెనాల్ ఏఈ జమాల్ వలి చెప్పారు .చెన్నూరు ఎస్బిఐ ఎదురుగా ఉన్న కేసీ కెనాల్ భూముల్లోని సర్వే నంబర్ 840 బి 1,841 లలో ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని స్థానిక రైతు అంబవరం భాస్కర్ రెడ్డి జూలై నెలలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరిగింది .ఈ విషయంపై పలు వార్తాపత్రికలు జులై 30వ తేదీన "కేసి భూములు అక్రమ కట్టడాలు " అనే శీర్షికతో వార్తలు ప్రచురితమయ్యాయి .దీంతో స్పందించిన కేసీ కెనాల్ అధికారులు అక్రమ కట్టడాలను పరిశీలన చేసి స్థానిక రెవిన్యూ అధికారులను ,కేసీ కెనాల్ పరిధిలో హద్దులు నిర్ణయించాలని కోరడం జరిగింది. దీంతో సెప్టెంబర్ 11వ తేదీన బుధవారం కేసీ కెనాల్ అధికారులు స్థానిక రెవెన్యూ సర్వేయర్ సోమశేఖర్ ద్వారా కొలతలు వేయడం జరిగింది. ఈ విషయంపై కేసీ కెనాల్ ఏ ఈ జమాల్ వలి విలేకరులు వివరణ కోరగా కేసీ కెనాల్ భూమి కొంత మేరకు ఆక్రమణ గురి కావడం నిజమేనని స్థానిక సర్వేయర్ సోమశేఖర్ రెవెన్యూ సిబ్బందిద్వారా కొలతలు వేయడం జరిగిందన్నారు. అలాగే రెవెన్యూ అధికారులు ఇచ్చిన రిపోర్ట్ మేరకు కేసి కెనాల్ పై అధికారులదృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అలాగే పై అధికారుల నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు .ఈ విషయంపై అర్జీదారుడు అంబవరం భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... కలెక్టర్ కు గ్రీవెన్స్ ద్వారా ఫిర్యాదు చేసిన 40 రోజులకు అధికారులు చర్యలు చేపట్టారన్నారు. అలాగే చెన్నూర్ హైవే కాలువ నుంచి భారతి పాఠశాల వరకు కొలతలు వేసి హద్దులు నిర్ణయిస్తే రైతులకు రస్తా ఏర్పడుతుందన్నారు.అంతవరకు ఉన్న కంప చెట్లను తొలగిస్తే కొలతలు చేపడతామని చెప్పారు. కేసి కెనాల్ అధికారులు తగువిధంగా చర్యలు తీసుకోకపోతే మళ్లీ ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జరిగే గ్రీవెన్స్ సెల్ ను ఆశ్రయించక తప్పదని అన్నారు .ఈ విధంగా ప్రభుత్వ భూములు ఆక్రమం గురి కాకుండా అధికారులు ఎట్టి చర్యలు చేయబడితే ఇతరులు ఇటువంటి పని చేయకుండా కనువిప్పు కలుగుతుందన్నారు అధికారులు చర్యల కోసం రైతులు ఎదురుచూస్తున్నారని తెలియజేశారు.

# సేరుపల్లి గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**శ్రీరంగాపూర్/వనపర్తి, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల్ తహసిల్దార్ ఆఫీస్ దగ్గర ఎమ్మెల్యే మెగా రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకుడు చీర్ల వెంకటేష్ సాగర్ దగ్గర ఉండి సేరుపల్లి గ్రామానికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇది చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో షేర్ పల్లి కాంగ్రెస్ నాయకులు నాగరాజు, గట్టయ్య, హేమంత్, బంగారు బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనపై చర్య తీసుకోండి

తాగి అసభ్యంగా రాకుండా చర్యలు
కమిషనర్‌కు ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

**హైదరాబాద్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

గణెష్ నిమిజ్జనంపై పోలీస్ కమిషనర్‌కు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. గత నిమజ్జన సమయంలో చాలామంది మద్యం సేవించి అసభ్యకరంగా ప్రవర్తించారని గుర్తుచేశారు. సోషల్ మీడియాలో ఆ వీడియోస్ వైరల్ కూడా అయ్యాయని తెలిపారు. గణెశిష్ నిమజ్జనం సమయంలో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. గణెశిష్ నిమజ్జన సమయంలో ఎవరు కూడా మద్యం సేవించవద్దన్నారు. భక్తి భావంతో నిమజ్జనం చేయాలన్నారు. మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమాల్లో పాల్గొన్న వారిపైన పోలీసులు చర్యలు తీసుకోవాలి అని ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు.. ఖైరతాబాద్ బడా గణెశిషున్ని నిన్న (మంగళవారం) దర్శించుకున్న హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణెశిష్ నిమజ్జనం ఏర్పాట్లపై మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది జరిగినట్లుగానే ఖైరతాబాద్ గణెశిషుడి విగ్రహం నిమజ్జనాన్ని మధ్యాహ్నంలోపు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందిస్తామని స్పష్టం చేశారు. ఉదయం 6 గంటలకు అన్ని కార్యక్రమాలు పూర్తయ్యేలా చేసి విగ్రహాన్ని తరలించడానికి సన్నాహాలు చేస్తామని, 70 అడుగుల భారీ విగ్రహాన్ని మధ్యాహ్నం 1:30లోపు నిమజ్జనం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

# 17న తెలంగాణ విమోచన దినోత్సవం

ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహణ
ప్రకటన విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది. నిజాం రాజు కబంధ హస్తాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి 1948 సెప్టెంబర్ 17వ తేదీన విమోచనం కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించేవారు. ఒక్కో ప్రభుత్వ హయాంలో ఒక్కో పేరుతో నిర్వహించేవారు. విలీనం అని ఒకరు, విమోచనం ఇంకొకరు.. విద్రోహ దినం అని రకరకాల పేర్లతో పిలిచే వారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సమైక్యత దినోత్సవంగా నిర్వహించింది. ప్రజా పాలన దినోత్సవంగా 17వ తేదీన నిర్వహిస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆ రోజున మంత్రులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల్లో అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనే నేతల పేర్లను విడుదల చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థల ఆఫీసులు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగరవేయాలి. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ రాష్ట్రంలో 1945లో రైతుల తిరుగుబాటు పక్రియ మొదలైంది. వెట్టి చాకిరీ, భగీలా, లెవీ విధానం, జాగీర్దార్లపై తిరుగుబాటు ప్రారంభమైంది. 1947లో భారత దేశానికి స్వాతంత్య్రం వచ్చింది. తెలంగాణ మాత్రం నిజాం పాలనలో మగ్గుతోంది. బ్రిటిష్ ఇండియాలో ఉన్న భూభాగాన్ని మాత్రమే బ్రిటిష్ వారు అప్పగించారు. సంస్థానాలు దేశంలో కలవాలా లేదా అనే నిర్ణయాన్ని వాటికే వదిలేశారు. దాంతో నిజాం రాజు భారతదేశంలో కలిసేందుకు అంగీకరించలేదు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చొరవతో నిజాం రాజు తొకముడిచారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన నిజాం రాజు కబంధ హస్తాల తెలంగాణ రాష్ట్రానికి విముక్తి కలిగింది. ఆ రోజు నుంచి తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించేవారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తామని ప్రకటన చేసింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## కర్నూలో జిల్లా మత సామరస్యానికి ప్రతీక

**ఆదోనిలో గణేష్ శోభాయాత్ర లో మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు తో కలిసి పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు**





**ఆదోని, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎలాంటి గొడవలు లేకుండా గణేష్ నిమజ్జనం వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు కోరారు.. ఆదోనిలో గణేష్ నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో మాజీ ఎం.ఎల్.ఏ మీనాక్షి నాయుడు తో కలిసి ఆయన పాల్గొన్నారు..ముందుగా విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి పూజలు చేసిన ఎం.పి, మాజీ ఎం.ఎల్.ఏ లు అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు... ఈ సందర్భంగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా గణేష్ శోభాయాత్ర లో అందరు కలిసి ఆనందంగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు.. కర్నూలు జిల్లా మత సమారస్యానికి ప్రతీక అని, ఇక్కడ అన్ని కులాల వారు అన్ని పండుగలను కలసి జరుపుకుంటారాన్న ఎం.పి, ఇక కర్నూలు జిల్లా అభివృద్ధికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని , జిల్లాలోని సమస్యలను పరిష్కరించి అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ అధ్వర్యంలో మహా అన్నదాన



**పీపుల్స్ మోటివేషన్, నర్సంపేట:**

పట్టణ పరిధిలో గల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని మహా అన్నదాన కార్యక్రమం నీ నిర్వహించిన కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్. మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండీ భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రతి ఏటా గణపతి నవరాత్రి వేడుకలు జరుపుతాము అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, మౌనిక, నవీన్, కళ్యాణసతీష్, కోమల, కృష్ణ, రమాదేవరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వరదల్లో ఉన్న ప్రజలను వదిలి జైలులో పరామర్శలా

**అమరావతి,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్) :**

వర్షాలు, వరదలతో ఏపీ ప్రజలు అల్లాడుతుంటే వైసీపీ అధినేత వైఎస్ జగన్ రాజకీయాలు చేస్తున్నారని ఏపీ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. మంగళగిరి టీడీపీ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. విజయవాడ వాసులు 12 రోజులుగా వరదలో బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తే వారిని పరామర్శించకుండా జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగాం సురేష్‌ను పరామర్శించడం సిగ్గుచేటని అన్నారు. బెంగళూరు ప్యాలెస్‌లో కూర్చునే వాళ్లకు ప్రజల కష్టాలు ఏం తెలుస్తాయని ఆరోపించారు. ప్రజలు కష్టాల్లో ఉంటే జగన్‌కు రాజకీయాలు కావాల్సి వచ్చిందా అంటూ నిలదీశారు.వరద బాధితులను కనీసం 20 నిమిషాలపాటు కూడా పలకించ లేదని, జైలులో ఉన్న వ్యక్తి కోసం బెంగళూరు నుంచి గుంటూరు జైలుకు వచ్చి సమయం కెటాయించడం శోచనీయమన్నారు. జనాలు కష్టాల్లో ఉన్నప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని అన్నారు. వైసీపీ హయాంలో కడప జిల్లా పింఛా, అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి వంద మంది వరకు చనిపోతే ఇప్పటివరకు జగన్‌ను ఒక్క పైసా అందించలేదని ఆరోపించారు. విజయవాడకు వంద సంవత్సరాల తరువాత భారీ వర్షాలు పడి వరదలు వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు 12 రోజుల పాటు క్షేత్రస్థాయిలోనే ఉండి బాధితులకు అండగా నిలిచారని ప్రశంసించారు. అధికారులందరిని మోహరించి కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.

# చెన్నూరులో వినాయకులు పురవీధుల్లో ఊరేగింపు


**చెన్నూరు హైవే వంతెన వద్ద నిమజ్జనం కోసం అధికారులు ఏర్పాట్లు**
**చెన్నూరు సిఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో విస్తృత బందోబస్తు**

**చెన్నూరు, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

చెన్నూరు మండల వ్యాప్తంగా ఐదు రోజులు పాటు జరిగిన వినాయక ఉత్సవాలు ఐదో రోజు చెన్నూర్ లో వినాయక ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శివాలయం వీధి. భవాని నగర్. రాయలసీమ గ్రామీణ బ్యాంక్. కొత్త రోడ్డు. చెన్నూర్ లో పలు ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలు ఊరేగింపు పురవీధుల గుండా బుధవారం అత్యంత వైభవంగా కొనసాగింది. ఊరేగింపులో నృత్యాలు చేస్తూ డబ్బులు వాయించుకుంటూ రంగులు వెదజల్లుకుంటూ బాణాసంచా పేలుస్తూ ఊరేగింపు కొనసాగించారు. అనంతరం చెన్నూరు హైవే వంతెన వద్ద. అలాగే చెన్నూరు కొండపేట పెన్నా నది వంతెన మధ్య వంతెన పై నుంచే విగ్రహాలను పెన్నా నదిలో నిమజ్జనం చేసేందుకు చెన్నూరు సిఐ పురుషోత్తం రాజు అలాగే మండల రెవెన్యూ అధికారులు భారీగా ఏర్పాటు చేశారు. కడప పరిసర ప్రాంతాల నుంచి విగ్రహాలు రావడంతో పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో చెన్నూరు పెట్రోల్ బంకు వద్ద ప్రత్యేక చెక్పోస్ట్ ను ఏర్పాటుచేసి విగ్రహాలు తీసుకొచ్చిన వాహనాల్లో భక్తులను దించివేసి డ్రైవర్ ఇద్దరు వ్యక్తులకు మాత్రమే అనుమతించారు. హైవే వంతెన వద్ద నిమజ్జనం కోసం ఉపయోగించే ప్రోక్లైన్ల సహాయంతో వినాయక విగ్రహాలను పెన్నా నదిలోకి వదులుతున్నారు. పెన్నా నదిలో ఎవరిని దిగకుండా రెవిన్యూ అధికారులు సీఐ పురుషోత్తం రాజు ఆధ్వర్యంలో విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు.



# నర్సంపేట పట్టణంలో శునకాల స్వైర విహారం







**భయభ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు**
**శునకాలు పట్టుబడికి ఇటీవల 5 లక్షలు మంజూరు**
**పట్టుబడిని పాతర పెట్టి డబ్బులు స్వాహా చేసిన మున్సిపల్ అధికారులు**

**పీపుల్స్ మోటివేషన్, నర్సంపేట :-**

నర్సంపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని గత ప్రభుత్వ పనితీరు కంటే ఉన్నతమైన స్థానంలో పట్టణాన్ని అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా పనులు చేపడతామని నూతన సర్కారు ఎన్నో హామీలు ఇచ్చిన నేటికి పట్టణ అభివృద్ధి శూన్యంగానే విలపిస్తుంది. పట్టణానికి రింగురోడ్డు, హంగులు ఆర్భాటాలు అంటూ ఎన్నో హామీలు ఇచ్చిన హామీలుగానే ఉన్నాయి తప్ప నెరవేరిన దాకాలు లేవంటున్నారు పట్టణ ప్రజలు. పట్టణంలో ప్రజలకు అవసరమైన పనులు మాత్రం తుంగలో తొక్కి తామేదో చేసినట్టు పట్టణ ప్రజలను మభ్యపెట్టి కోట్ల రూపాయలు కాజేశారు మున్సిపల్ అధికారులు. వివరాల్లోకి వెళితే నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డులో పిచ్చికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి అంటూ పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పిచ్చి కుక్కలు వలన చిన్నపిల్లలను ఆరు బయటకు పంపాలంటే తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని జీవించాల్సిన అవసరం నర్సంపేట పట్టణంలోని ఒకటవ వార్డులో నెలకొంది అంటు పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శునకాలు, వానరాలు పందులు బాటసారిలను పీక్కుతింటున్నాయని భయభ్రాంతులకు గురవుతున్నారు పట్టణ ప్రజలు. ఇదంతా ఇలా ఉంటే జంతువుల పేరిట లక్షల నొక్కేశారు అంటూ పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులపై నిప్పులు చేరుగుతున్నారు.

**దేవోజు తిరుమల, సదానందం... మాటల్లో (ఒకటవ వార్డు కౌన్సిలర్): ...**

గత కొద్దిరోజులుగా పట్టణ ప్రజలను కుక్కలు, కోతులు, పందులు తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గత మూడు నెలల క్రితమే వీధి జంతువులను పట్టడం కొరకు మున్సిపల్ అధికారులు బిల్లులో 5 లక్షల రూపాయలు ప్రవేశపెట్టారు. ఒకటవ వార్డులో మాత్రం ఒక పిచ్చికుక్కని పట్టిన దాఖలాలు మాత్రం లేవు ... ఈ పిచ్చికుక్కల బెడద నుండి మమ్మల్ని కాపాడాలంటూ వారు తెలిపారు. జంతువుల పేరిట ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయించుకొని ప్రభుత్వ సొమ్మును కాజేసిన మున్సిపల్ అధికారులపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు ఒకటవ వార్డు కౌన్సిలర్ కోరుతున్నారు.

# విజయవాడ వరద బాధితుల ఆర్థిక సహాయార్థం

**విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విరాళాల సేకరణ**
**దయార్థ హృదయంతో చలించి ఆర్థికచేయుత అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు**
**ఉద్యమాలే కాదు సమాజ సేవలోనూ ముందుంటామని విద్యార్థి, యువజన సంఘాల నేతల పిలుపు**




**దేవనకొండ, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

విజయవాడ వరద బాధితుల ఆర్థిక సహాయం నిమిత్తం విరాళాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణ, ఏఐఎస్ఎఫ్ మండల మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు, భాస్కర్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గత కొన్ని రోజుల క్రితం అధిక వర్షాల కారణంగా విజయవాడ నగరంలో ముంచెత్తిన వరదల నేపథ్యంలో తీవ్రంగా నష్టపోయిన ప్రజానీకానికి ఆర్థిక చేయూత అందించేందుకు సిపిఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో దేవనకొండ పట్టణంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నిత్యం విద్యార్థి, యువజన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేపట్టడమే కాకుండా సమాజ సేవలోనూ ముందుంటామని వరద బాధితులకు అండగా తమ వంతు బాధ్యతగా దాతల సహాయంతో సేకరించిన నిధులతో కొంతమేరకైనా వరద బాధితులకు ఉపశమనంగా ఉంటుందని వారు తెలిపారు. విజయవాడ నగరంలో సంభవించిన ఆర్థిక నష్టం అంచనా వేయలేనంత తీవ్రంగా ఉండడం వలన సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు దయార్థ హృదయంతో మంచి మనసుతో ఆలోచించి వరద బాధితులకు ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వివిధ వర్గాల ప్రజల నుండి సేకరించిన విరాళాల మొత్తం:-11,209 సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. రామచంద్రయ్య, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గిడ్డయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే జగన్నాథం లకు సీపీఐ మండల కార్యదర్శి ఎం. నరసారావు, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఈ నిధులను సిపిఐ రాష్ట్ర సమితి తరపున "ఏపీ సీఎం సహాయ నిధికి" పంపనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజనేయులు, ప్రజాసంఘాల నాయకులు వీరాంజనేయులు, శ్రీనివాసులు, రవి, రామంజి, నాగరాజు, నరేష్, సురేంద్ర, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
గురువారం । సెప్టెంబర్ । 12 । 2024


# అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుని, గూగులోతు సౌమ్యకు ఘన సన్మానం

**కేఎల్ఆర్ ఫుట్బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో**
**ముఖ్య అతిధులు రాష్ట్ర క్రీడ చైర్మన్ శివసేనారెడ్డి**
**ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి**
**గత ప్రభుత్వంలో మరుగున పడిపోయిన విద్య వ్యవస్థ**
**కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట**
**తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు పాలన నిర్వీర్యం**

**పెబ్బేరు, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో బుధవారం రోజు బిజెపి క్యాంపు క్రీడా మైదానంలో అంతర్జాతీయ ఫుట్బాల్ క్రీడాకారుని గూగు లోతు సౌమ్యకు సన్మానంచేయడం జరిగింది. అలాగే ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తో పాటు సభ్యులు కూడా సన్మానం చేశారు. అదేవిధంగా క్రీడల రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి శివసేన రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి పాల్గొని జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఆట పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పదేళ్లపాటు విద్యా వ్యవస్థ నిర్వీర్యం అయింది తప్ప ఎక్కడ అభివృద్ధికి నోచుకోలేదని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి నేతృత్వంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. పెబ్బేరు పట్టణ, కేంద్రంలో చేపట్టిన పలు కార్యక్రమాలు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో లక్ష్మి,ఆర్ఐ రాఘవేంద్రరావు, డిటి లక్ష్మీకాంత్, లబ్ధిదారులు పాల్గొన్నారు. అనంతరం స్కూల్ దగ్గర ఆటో పోటీలలో పాల్గొన్న రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి తోపాటు,వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరయ్యారు వారు మాట్లాడుతూ,విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి మండల కేంద్రంలో ఒక ఎడ్యుకేషన్ ఇంటిగ్రేటెడ్ హబ్ గా ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న కాలంలో ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై దృష్టి సారించాలని క్రీడలతోనే ఉన్నత స్థాయి గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారులు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, సురేందర్ గౌడ్, సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ కర్ణశ్రీ, వైస్ చైర్మన్ కర్రి స్వామి టి రాముడు, అదేవిధంగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు ఎంఈఓ జయరాములు విద్యార్థిని విద్యార్థులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# అతివృష్టి వలన పంట నష్టపోయిన రైతులనుఆదుకోవాలి




**దేవనకొండ, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్) :**

దేవనకొండతహసిల్దార్ కార్యాలయం ముందు అఖిలభారత రైతు మహాసభ సంఘం ఆధ్వర్యంలో ధర్నా ఎకరాకు 30 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి రైతు సంఘం జిల్లా నాయకులు బోయ మునిస్వామి డిమాండ్ చేయడం జరిగింది. మండల కేంద్రమైన దేవనకొండ తహసిల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు మహాసభ సంఘం ఆధ్వర్యంలో గత 15 రోజులుగా అకాల వర్షాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా రైతులు వేసిన అన్ని రకాల పంటలన్నీ మునిగిపోవడం పాడైపోవడం కుళ్ళిపోవడం కొట్టుకొని పోవడం జరిగిందని రైతు పంట చేతికి రాకుండా నేలపాలు అయిందని దేశానికి అన్నం పెడుతున్నటువంటి రైతును ఆదుకోవాల్సినటువంటి బాధ్యత పాలకవర్గాలపై ఉందని రైతు కష్టాల్లోనూ నష్టాల్లోనూ జీవనం కొనసాగిస్తున్నాడని ఒకవైపు రైతు నకిలీ విత్తనాలతో నష్టపోతున్నాడని ఒకవైపు రైతులు పండించిన పంటకు కూరగాయల పంటకు ధర లేక నష్టపోతూనే ఉన్నాడని మరొకవైపు ప్రకృతి కన్నెరా చేయడం వల్ల రైతు నష్టపోతూనే ఉన్నాడని దేశానికి అన్నం పెట్టే రైతు కంటనీరు పెడుతున్నాడని అప్పుల పాలవుతున్నాడని ఆత్మహత్యలు చేసుకుంటున్నాడని అన్నపూర్ణ రాష్ట్రంలో ఏ రైతు కూడా కంటనీరు పెట్టకుండగా ఆత్మహత్యలు జరగకుండా నష్టపోకుండా ఆ రైతుల్ని కాపాడాల్సిన బాధ్యత పాలకవర్గాలకు ఉందని ఎకరాకి 40 వేల రూపాయల నుండి 50 వేల రూపాయల దాకా పత్తి వేరుశనగ టమోటా మిరప ఉల్లి అన్ని రకాల పంటలన్నీ కూడా కుళ్ళి పాడైపోవడం నష్టపోవడం జరిగిందని కర్నూలు జిల్లాను పచ్చి కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకునే దాని కొరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పంట పొలాలను పరిశీలించి నివేదికలు తయారు చేసి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున పంట నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని చెప్పేసి ధర్నా సందర్భంగా మాట్లాడటం జరిగింది ఈ ధర్నా కార్యక్రమంలో ధర్మా, రాము, కండోజి, ఏసేపు, నాగరాజు, చిన్న,రమేష్ ,సరోజా, లలిత, లక్ష్మి,సునీత,కమల,జానకి,తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ప్రారంభం అయిన గణేష్ నిమజ్జన మహోత్సవ కార్యక్రమం

**నంద్యాల, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**




నంద్యాల చెరువు కట్ట వద్ద గణేష్ ఘాట్ లో మొదటి విగ్రహం నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఐపిఎస్.. వినాయక నిమజ్జన కార్యక్రమం శాంతి యుతం గా భక్తి ఆధ్యాత్మికతతో సాగాలి. నేడు జరిగే గణనాధుడి నిమర్జనం కు ఎలాంటి డిజే లకు అనుమతి లేదు అని తెలిపిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు నంద్యాల డీఎస్పీ యుగంధర్ బాబు, ఎస్బీ సీఐ లు మోహన్ రెడ్డి, ఎరిషా వలి, నంద్యాల ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా మరియు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్

**ఆదోని, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**



బుధవారం ఆదోని పట్టణంలో జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తో కలిసి పర్యటించారు. ఇస్వి పోలీసుస్టేషన్ పరిధిలోని చిన్న హరి వాణ%శీ% గ్రామ సమీపంలో ఉన్న ఎల్ ఎల్ సి కెనాల్ లో గణేష్ ఉత్సవ కమిటి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జన ఘాట్ ను పరిశీలించారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులకు,




సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు, సలహాలు చేసి దిశా నిర్దేశం చేశారు. గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో అక్కడ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ పూజలో ఎస్పీ పాల్గొన్నారు. కెసి కెనాల్ నీటి ప్రవాహాన్నీ, భారీ క్రేన్స్ , స్విమ్మర్స్ , బోట్ల ను పరిశీలించారు. ఆదోని పట్టణంలో నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలన్నారు. ప్రజలకు అసౌకర్యం, ట్రాఫిక్ అంతరాయం వంటివి లేకుండా చూడాలన్నారు. నిమజ్జన సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అన్ని శాఖలతో సమన్వయంతో గట్టిగా పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఆదోని డిఎస్పీ సోమన్న , పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య, హెూంగార్డ్ డిఎస్పీ కృష్ణమోహన్, ట్రైన్ డిఎస్పీ ధీరజ్, సీఐలు ప్రసాద్, కేశవరెడ్డి, పవన్ కిశోర్, నల్లప్ప, గంట సుబ్బారావు, గణేష్ ఉత్సవ కమిటి సభ్యులు, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## అప్పల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**సిద్దిపేట,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట జిల్లా తొగుట మండల పరిధిలోని గల కాన్గల్ గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దొమ్మాట స్వామి(35)అనే రైతు గత ఐదు సంవత్సరలుగా గ్రామానికి చెందిన పెద్దమాతర మల్లయ్య వద్ద మూడు ఎకరాల వ్యవసాయ పోలాన్ని కౌలుకు తీసుకొని సాగు చేస్తున్నాడు. అయితే పంటలు సరిగా పండనందున అప్పులు ఎక్కువై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాడు. చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక జీవితంపై విరక్తి చెంది తను కౌలుకు చేస్తున్న వ్యవసాయ పొలం వద్ద వేప చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. మృతుడి భార్య దొమ్మాట లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దార్యాప్తు చేస్తున్నాట్లు ఎస్ఐ వి.రవికాంతారావు తెలిపారు. స్వామి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**గత ప్రభుత్వం అభివృద్ధి అంటూనే అంత నాశనం చేశారు**
**గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు**



**శ్రీరంగాపూర్/వనపర్తి, సెప్టెంబర్ 11 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ని ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి స్వయంగా ఆయనే లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు వారు మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పదేళ్ల కాలంగా ఒక్క రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని అభివృద్ధి అంటూనే అంతా నాశనం చేశారు ఆర్టీసీలో ఒక్క జాబు కూడా వేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహిళా సంఘాలను బలోపేతం చేసేందుకు వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీరంగాపూర్ ఎక్స్ జడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సరదాగా..

ఒక బ్రిటిష్ కల్నల్ సాబ్ తన సిపాయిలతో ఎక్కడికో వెళ్తుండగా పొరపాటున చూసుకోకుండా ... నేలబారున ఉన్న నూతిలో పడిపోయారు.... వెంటనే ఎలర్టయిన సైనికులు ఒక తాడు తీసుకొచ్చి కల్నల్ ని పైకి లాగుతున్నారు .... సచ్చిచెడి కల్నల్ నూతి పై అంచుకొచ్చేసరికి .... నిబంధనలు ఖచ్చితంగా పాటించే సిపాయిలు .... ఎటెన్షన్ లోకి వచ్చి ... తాడు వదిలేసి కల్నల్ కి సెల్యూట్ చేసేసరికి ... కల్నల్ మళ్ళా నూతిలో పడిపోయాడు.. ఇలా .... మూణ్ణాలుగుసార్లు .... తాడట్టుకుని కల్నల్ పైకి రావటం ... ఆయన్ని చూసిన జవాన్లు శాల్యూట్ చేసే పనిలోపడి తాడొదిలేయటం .... దొరగారు మళ్ళా నూతిలో పడిపోటం చూసిన పెద్దాయనొకడు ..... అదికాదుగాని అబ్బాయిలు.... ఈయనకంటే సీనియర్ ఆఫీసర్ పట్టుకురండయ్యా .... ఆయనయితే .... ఈయనగారు బైటికొచ్చినప్పుడు శాల్యూట్ సెయ్యడు .... పని జరుగుద్ది ... అనేసరికి ... ఆ ఐడియా నచ్చిన సిపాయిలు ... బ్రిగేడియర్ ని తీసుకొచ్చారు .... సైనికుల సాయంతో బ్రిగేడియర్ ... తాడట్టుకుని కల్నల్ ని బయటకు లాగుతున్నాడు .... మొత్తానికి పై అంచుకు చేరిన కల్నల్... ఇంక పర్లేదు బయటకొచ్చేస్తాడు అనుకుంటుండగా .... అతను తాడు లాగుతున్న బ్రిగేడియర్‌ని చూశాడు.... నిబంధనలంటే ప్రాణమిచ్చే కల్నల్... వెంటనే తన పై అధికారికి శాల్యూట్ చేశాడు.... ఇంకేముంది మళ్ళా ఎనక్కి నూతిలోకి పడిపోయాడు.... ఇదంతా చూసి చిర్రెత్తిపోయిన బ్రిగేడియర్ .... ఒరేయ్ బుర్ర తక్కువ దద్దమ్మల్లారా..!! వెళ్లి వాడి బ్యాచ్‌మేట్ ఎవడైనా ఉన్నాడేమో చూసి అతణ్ణి పట్రండి .... ఆడైతే .... ఆడూ ఈడూ సేమ్ క్యాడర్ కాబట్టి ఈ శాల్యూట్‌ల గోలుండదు ....అని హుకుం జారీ చేశాడు .... వెంటనే స్పందించిన సైనికులు .... కల్నల్ బ్యాచ్‌మేట్ ఎవర్నో వెతికి పట్టుకొచ్చి పాపం కల్నల్ని నూతి నుండి బయటకు తీసేసరికి కథ సుఖాంతం అయ్యిందనుకోండి .... నీతి : ఎప్పుడూ మీ బ్యాచ్‌మేట్లను క్లాస్‌మేట్‌లను మాత్రం మర్చిపోకండి....

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల ఏరివేత

**ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ముష్కరుల హతం**

**శ్రీనగర్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

జమ్మూ కశ్మీర్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు బుధవారం ఎదురు కాల్పులు జరిగాయి. సైన్యం, పోలీసుల ప్రత్యేక బృందం ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టింది. ఆర్మీకి చెందిన పారా మిలటరీ, 22 గర్వాల్ రైఫిల్స్, కేంద్రపాలిత ప్రాంత పోలీసులకు ప్రత్యేక ఆపరేషన్ గ్రూప్ ఉగ్రవాదుల కోసం సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించింది. ఉదంపూర్, కథువా జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో ఉగ్రవాదుల సంచారానికి సంబంధించి సమాచారం అందుకున్న భద్రతా బలగాలు అక్కడికి చేరుకొని సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. భారీ వర్షాలు, క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు ఉన్నా ఉగ్రవాదులను ఏరివేయడంలో భద్రతా బలగాలు విజయం సాధించాయి. ప్రస్తుతం సంఘటనా స్థలంలో భారీగా బలగాలను మోహరించారు. ఏదైనా అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం ఇవ్వాలని సైన్యం పౌరులకు విజ్ఞప్తి చేసింది. హతమైన ఉగ్రవాదుల నుంచి ఎం4 రైఫిల్, ఏకే రైఫిల్, పిస్టల్ సహా పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఇదిలా ఉండగా.. జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి ఈ నెల 18 నుంచి మూడు దశల్లో ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. తెల్లవారుజామున జమ్మూ కశ్మీర్‌లోని అఖ్నూర్ సెక్టార్‌లో పాక్ బలగాలు అకారణంగా జరిపిన కాల్పుల్లో సరిహద్దు భద్రతా దళం సైనికుడు గాయపడ్డాడు. సైనికులు అప్రమత్తంగా ఉన్నారని భారత్-పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దులో కాపలా కాస్తున్న బీఎస్ఎఫ్ పేర్కొంది. ఈ సరిహద్దు సుమారు 3,323 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# సొంత ఆదాయం పెంచుకునేలా గత మద్య విధానం

**అక్టోబర్ 1నుంచి కొత్త మద్య విధానం అమలు: మంత్రి కొల్లు**

**విజయవాడ,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

గత వైకాపా ప్రభుత్వం మద్యం విధానాన్ని అస్తవ్యస్తం చేసిందని అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. సొంత ఆదాయం పెంచుకునేలా ఆదాయానికి గండి కొట్టేలా గత ప్రభుత్వం మద్యం పాలసీని అమలు చేసిందని మండిపడ్డారు. నాటి మద్యం పాలసీ కారణంగా ప్రజల ఆరోగ్యం నాశనమైందని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్త మద్యం పాలసీ రూపకల్పనపై బుధవారం కేబినెట్ సబ్ కమిటీ తొలి సమావేశం జరిగిందని తెలిపారు. మంచి మద్యం పాలసీని త్వరలోనే తీసుకొస్తామని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త పాలసీని తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఆరు రాష్ట్రాల్లోని మద్యం పాలసీలను అధ్యయనం చేస్తున్నామన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యం అందించేలా పాలసీ రూపొందించినున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వ విధానాలు, నాసిరకం మద్యం కారణంగా ఏపీలో గంజాయి వినియోగం పెరిగిందని ఆరోపించారు.




## కోచింగ్ సెంటర్ల నిర్వహణలో మార్గదర్శకాలు

**చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం**

**హైదరాబాద్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో విద్యా వ్యవస్థపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం సమావేశమైంది. మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్క ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో తేవాల్సిన సంస్కరణలపై ఉపసంఘం చర్చించింది. కోచింగ్ సెంటర్ల నిర్వహణలో పాటించాల్సిన మార్గదర్శకాలపై కూడా చర్చ జరిగింది. కేంద్ర మార్గదర్శకాలు రాష్ట్రంలో అమలు కావట్లేదని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేయడంతోపాటు అమలు చేయాల్సిందేనని ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని కోచింగ్ సెంటర్లలో కేంద్ర మార్గదర్శకాలను అమలు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది.

## నేహారెడ్డి ప్రహరీ గోడ కూల్చివేతపై హైకోర్టులో విచారణ

**కూల్చివేత ఖర్చు వివరాలు సమర్పించాలని ఆదేశం**

**అమరావతి,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

విశాఖ జిల్లా భీమిలి బీచ్ సమీపంలో సీఆర్‌జడ్ నిబంధనలు ఉల్లంఘించి వైకాపా రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కుమార్తె పెనక నేహారెడ్డి నిర్మించిన ప్రహరీ గోడ కూల్చివేతపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరువర్గాలు తమ వాదనలను కోర్టుకు వివరించాయి. పెనక నేహారెడ్డి భీమిలి బీచ్‌లో నిర్మించిన కొంత గోడను అధికారులు కూల్చినట్లు జీవీఎంసీ తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. అయితే అందుకైన ఖర్చులు ఎవరు భరించారని న్యాయమూర్తి ప్రశ్నించగా.. జీవీఎంసీ ఖర్చులతోనే కూల్చినట్లు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. అయితే కూల్చివేతలకు అయిన ఖర్చులకు సంబంధించిన బిల్లులను సమర్పించాలని జీవీఎంపీ తరఫు న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. మిగిలిన నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని జస్టిస్ ప్రశ్నించగా.. మూడ్రోజుల్లో సమాధానం ఇవ్వాలంటూ నేహారెడ్డికి నోటీసులిచ్చినట్లు జీవీఎంసీ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. అనంతరం విచారణను వచ్చే బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది. అయితే నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్‌లో నేహారెడ్డి నిర్మాణాలు చేపడుతున్నారంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## యాదాద్రి ప్లాంట్‌లో కాపర్ వైర్ చోరీ

**చోరీ గ్యాంగ్‌ను పట్టుకున్న పోలీసులు**

**మిర్యాలగూడ,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో కాపర్ చోరీ చేసి పాత ఇనుము వ్యాపారులకు విక్రయిస్తున్న గ్యాంగ్‌ను పోలీసులు అరెస్ట్‌చేశారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన ప్రెస్?మీట్?లో ఎస్పీ శరత్‌చంద్ర పవార్ వివరాలు వెల్లడించారు. నిందితులు దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద యాదాద్రి పవర్ ఎ÷-లాంట్‌లోని బీహెచ్‌ఈఎల్ కంపెనీకి చెందిన అన్లోడ్ చేసినటువంటి స్టోర్ యాడ్ కాపర్ వస్తువులను దొంగిలించి నిర్మానుష్య ప్రాంతంలో దాచి పెట్టేవారు. ఆ తర్వాత మిర్యాలగూడలోని పాత ఇనుము షాపులో కోట్లలో అమ్మారు. మిర్యాలగూడకు చెందిన మేకల శ్రీను, దామరచర్ల మండలం తాళ్ల వీరప్ప గూడెం గ్రామానికి చెందిన పెండెం భాస్కర్, సాత్ తండా చెందిన గుగులోతు రఘు, దుబ్బ తండాకు చెందిన కొర్ర శివ, తాళ్లవీరప్పగూడెం గ్రామానికి చెందిన చెన్న బోయిన నాగయ్య, సాత్ తండాకు చెందిన గుగులోతు రాముడు, మిర్యాలగూడ పట్టణానికి చెందిన బత్తుల జానకి రాములు, పగడాల బాలరాజులు ముఠా సభ్యులుగా ఏర్పడి రెండేండ్లుగా దొంగతనానికి పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇవాళ ఉదయం ఈదలగూడ సమీపంలో నిందితులను పట్టుకున్నామని చెప్పారు. వారి వద్ద నుంచి రూ. 26 లక్షల నగదు, 2 మహీంద్ర క్యాంపర్ వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వారిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టామని తెలిపారు.

## వైద్యురాలిపై రోగి బంధువు దాడి

**గాంధీఆస్పత్రిలో ఘటన**

**హైదరాబాద్,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై దాడి జరిగింది. ఎమ్జ్గ÷న్సీ వార్డులో మహిళా జూనియర్ డాక్టర్‌పై రోగి సహాయకుడు దాడికి పాల్పడ్డాడు. అప్రాన్ లాగి, దాడి చేయడంతో అతడి బారి నుంచి ఇతర సిబ్బంది డాక్టర్‌ను కాపాడారు. డాక్టర్‌పై దాడికి పాల్పడిన దృశ్యాలు అక్కడి సీసీ కెమెరాలో స్పష్టంగా రికార్డు అయ్యాయి. పోలీసులు వెంటనే నిందితుడ్ని అదుపులోకి తీసుకుని చిలకలగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జూనియర్ డాక్టర్లు ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతోపాటు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. రోగి సహాయకుడు దాడికి పాల్పడటానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## విజయవాడ వరదలపై బాబై వైఫల్యం

**ఎక్స్ వేదికగా విజయసాయి విమర్శలు**

**అమరావతి,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రజల అవసరాలను గుర్తించగలిగే సామర్థ్యం ఏపీ ప్రభుత్వానికి లేదని వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి ఆరోపించారు. విజయవాడ వరదల విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరం విఫలమైందని ఎక్స్ వేదికగా ఆరోపించారు. కరోనాలాంటి విపత్తు సమయంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ ఎంతో సమర్థవంతంగా పనిచేశారని గుర్తు చేశారు. బాధితులను ఆదుకోవడంలో అసమర్థతను ప్రదర్శించుకుందని విమర్శించారు.

## భద్రాద్రి వద్ద కొనసాగుతున్న ఉధృతి

**అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి**

**భద్రాచలం,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

భద్రాచలం వద్ద గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బుధవారం ఇక్కడి వరద ఉధృతిని పరిశీలించారు. విస్తా కాంప్లెక్స్ వద్ద మురుగునీరు బయటకు తోడే ప్రక్రియ, గోదావరి కరకట్ట వద్ద వరద ఉధృతి, కొత్త కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నీటి పారుదల, పంచాయతీ, ఆర్‌అండ్‌బీ, అగ్రికల్చర్, విద్యుత్, వైద్య శాఖల అధికారులతో సమీక్షించారు. వరదల కారణంగా ఎదురయ్యే సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కూలిపోయిన విద్యుత్ స్తంభాలు, దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. గోదావరిలో నీటి ప్రవాహం 50 అడుగులు దాటి ప్రవహిస్తున్నందున ఎప్పటికప్పుడు వరద ఉధృతిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. అంతకంతకూ వరద ఉధృతి పెరుగుతోంది. కాగా భద్రాచలం వద్ద మంగళవారం సాయంత్రం 48 అడుగులుగా ఉన్న నీటిమట్టం.. ఇవాళ ఉదయానికి గరిష్టంగా 50.6 అడుగులకు చేరింది. దీంతో అధికారులు రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగిస్తున్నారు. 50.6 అడుగులకు నీటిమట్టం చేరిన తర్వాత వరద ఉధృతి క్రమేపీ తగ్గుముఖం పట్టింది.మరోవైపు గోదావరికి వస్తున్న వరదతో అధికారులు అలర్ట్ అయ్యారు. లోతట్టు గ్రామాల ప్రజలను వారిని పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. ఇప్పటికే ఏజెన్సీలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కాగా గోదావరి నీటిమట్టం 53 అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. కాగా.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భద్రాచలంలో రివ్యూ మీటింగ్ పెట్టారు. జిల్లా కలెక్టర్ జితేంద్ర వి పాటిల్ తో వరద ప్రవాహాన్ని పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు

## మార్చికల్లా 4వేల మెగావాట్ల ఉత్పత్తి

**భూ నిర్వాసితులకు తక్షణ పరిహారం**
**ప్లాంట్ వరకు నాలుగులేన్ల రహదారి నిర్మాణం**
**యాదాద్రి పవర్ ప్లాంట్ పనులప మంత్రుల సమీక్ష**

**నల్లగొండ,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని మనం గౌరవించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మహోన్నత ఆశయం కోసం వారు భూమిని త్యాగం చేశారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యేలా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దామరచర్లలోని యాదాద్రి పవర్‌ప్లాంట్ ఆయల్ సింకరైజేషన్ పరిశీలించిన అనంతరం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని అధికారులను ఆదేశించారు. 2025 మార్చి కల్లా యాదాద్రిలో 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడమే టార్గెట్‌గా పెట్టుకోవాలన్నారు. కూలీలను పెద్ద ఎత్తున తీసుకోవాలని సూచించారు. పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా ఇతర అవసరాలకు నాలుగు లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తదితరులు ఉన్నారు. దామచర్ల యాదాద్రి పవర్ ప్లాంట్ ప్రాజెక్ట్ పనులపై జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగంతో డిప్యూటీ సీఎం, మంత్రులు బుధవారం రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి రివ్యూ మీటింగ్ నల్గొండ జిల్లా కలెక్టర్, ఎస్పీతోపాటు పవర్ ప్లాంట్ ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు. వచ్చే మార్చి లోపు పవర్ ప్లాంట్ నుంచి 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు మంత్రులు ఆదేశించారు. మహోన్నత ఆశయం కోసం భూమిని త్యాగం చేసి.. ప్రాజెక్టు కోసం భూమి కోల్పోయిన వారిని గౌరవించాలని.. భూ నిర్వాసితులకు పరిహారం సత్వరమే చెల్లించాలని డిప్యూటీ సీఎం భట్టి సూచించారు. ప్రాజెక్టు ప్రారంభమయ్యే లోగా అర్హులైన వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అన్నారు. కూలీలను పెంచి, పవర్ ప్లాంట్ నుంచి దామరచర్ల వరకు బొగ్గు రవాణా, ఇతర అవసరాలకు 4 లైన్ల ప్రత్యేక రహదారి నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని మంత్రులు చెప్పారు.

## సెబ్‌ను రద్దు చేసిన ఎపి ప్రభుత్వం

**ఆయా శాఖలకు ఉద్యోగుల బదలాయింపు**

**అమరావతి,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో-సెబ్‌ను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది. సెబ్‌ను ఏర్పాటు చేస్తూ గత ప్రభుత్వం జారీ చేసిన 12 జీవోలను ప్రభుత్వం రద్దు చేసింది. సెబ్ విభాగానికి గత ప్రభుత్వం కేటాయించిన సిబ్బందిని రిలీవ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సెబ్ సిబ్బందిని ఎక్సైజ్ శాఖలో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. సెబ్ విభాగంలో వివిధ హోదాల్లో పని చేస్తున్న అధికారులను వారి మాతృశాఖల్లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసింది. సెబ్‌కు చెందిన ఫర్నిచర్, వాహనాలు, కంప్యూటర్లు, అ÷-దదె భవనాలను ఎక్సైజ్ శాఖకు అప్పగించాలని ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎక్సైజ్ శాఖలోని 70 శాతం ఉద్యోగులను.. సిబ్బందిని సెబ్‌కు గత ప్రభుత్వం కేటాయించింది. ఇన్నాళ్లూ ఎక్సైజ్ శాఖకు అనుబంధంగా సెబ్ పని చేసింది. ఈ మేరకు డీజీపీ ద్వారకా తిరుమలరావు ఉత్తర్వులు జారీ చేశారు.

## ఐదేళ్ల జగన్ పాలనలో బుడమేరు కబ్జా

**ఆనాటి పాపాలతోనే బెజవాడకు వరదలు**
**సిఎం చంద్రబాబు ఆగ్రహం**

**అమరావతి,సెప్టెంబర్11(పీపుల్స్ మోటివేషన్):**

వైఎస్ జగన్ పాలనా నిర్వాకం వల్లనే వరదలు వచ్చాయని చంద్రబాబు మండిపడ్డారు. కొల్లేరు ,తమ్మిలేరు పరివాహక ముంపు ప్రాంతాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. గత ఏడాదిలోనే బుడమేరుకి గండ్లు పడితే కనీసం పట్టించుకోకపోవడం వల్లనే సమస్యలు వచ్చాయన్నారు. టీడీపీ ప్రభుత్వంలో బుడమేరు ఆధునీకరణ కోసం మంజూరు చేసిన పనులను రద్దు చేశారనిమండిపడ్డారు. బుడమేరు మొత్తం జగన్ మనుషులు ఆక్రమించుకుని అమ్మేశారని.. నీళ్ళు పోవాల్సిన బుడమేరుని కబ్జా చేసి విజయవాడను ముంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లలో వైఎస్‌ఆర్‌సీపీ చేసిన పాపాలే.. రాష్ట్రానికి శాపాలుగా మారాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. బుడమేరు గండ్లు పూడ్చివేత విషయంలో ఆర్మీ సైతం చేతులెత్తేసినా ఏపీ ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ అధికారులను, మంత్రి నిమ్మల రామానాయుడు పట్టుబట్టి పూర్తి చేశారని చంద్రబాబు అభినందించారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క సారి కూడా బుడమేరు పూడిక తీయలేదని గుర్తు చేశారు. గతంలో వచ్చిన వర్షాలకు గండ్లు పడినా పూడ్చలేదన్ననారు. బుడమేరు వాగు పరిధిలో గత ప్రభుత్వం అక్రమార్కులను ప్రోత్సహించిందని చంద్రబాబు ఆరోపించారు. అక్రమ కట్టడాలకు తప్పుడు దారిలో అనుమతులిచ్చిందన్నారు. వాతావరణ మార్పుల వల్ల కుండపోత వర్షాలు, వరదలు వస్తున్నాయని.. ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వరదల ప్రభావం తీవ్రంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రకాశం బ్యారేజీకి కొట్టుకు వచ్చిన బోట్ల విషయంపైనా చంద్రబాబు స్పందించారు. ఎన్నికల్లో ఓడించిన ప్రజలపై కక్ష తీర్చుకునేందుకు కృష్ణా నదిలో బోట్లు వదిలి పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వదిలిపెట్టిన నాలుగు బోట్లు వైసీపీ వాళ్లవేనని.. ప్రకాశం బ్యారేజీని ధ్వంసం చేయడానికి ఆ పార్టీ వాళ్లు ఉద్దేశపూర్వకంగానే వాటిని నదిలో వదిలిపెట్టారని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ బోట్లకు వైసీపీ రంగులు ఉన్నాయని.. ఒక దానిని మరొకటి చైన్లతో కట్టి నదిలో వదిలి పెట్టారని.. ఇదంతా ప్లాన్ ప్రకారమే జరిగిందన్నారు. దాడులు చేసిన వారిని అరెస్టు చేయవద్దంటున్నారని మండిపడ్డారు. ఇసుక అక్రమ రవాణాకు ఉపయోగించే బోట్లను వారు వదిలారన్నారు. ఆ బోట్లు టీడీపీ వాళ్లవేనని రివర్స్ ప్రచారం చేస్తున్నారని.. జగన్ లాంటి క్రిమినల్ పై రాజకీయాలు చేయడం నామోషీగా ఉందన్నారు. ప్రజల కోసమ తాను భరిస్తున్నానని.. రౌడీలు, గూండాలను తాను ఎన్నడూ సహించలేదని, సామాన్యులకు ఇబ్బంది కలిగించే వారిపట్ల తానెప్పుడూ కఠిన వైఖరినే అవలంభిస్తానని ప్రకటించారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

గురువారం । సెప్టెంబర్ । 12 । 2024




# టెస్ట్ క్రికెట్‌ను ఏలే మొనగాడు మనోడే..

టెస్టు క్రికెట్‌లో రిషబ్ పంత్ గొప్ప బ్యాట్స్‌మెన్‌గా ఎదగగలడని భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అభిప్రాయపడ్డాడు. కోల్‌కతాలో జరిగిన ఓ ఈవెంట్‌లో గంగూలీ మాట్లాడుతూ, 'పంత్ టెస్టు క్రికెట్‌లో దిగ్గజ బ్యాట్స్‌మెన్‌గా ఎదగాలని చూస్తున్నాడు. అయితే, అంతకుముందు పొట్టి ఫార్మాట్‌లో మెరుగవ్వాలి' అని సూచించాడు. 26 ఏళ్ల స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ కారు ప్రమాదంలో గాయపడి దాదాపు ఒకటిన్నర సంవత్సరాల తర్వాత %ఖూ%తో రీఎంట్రీ ఇచ్చాడు. టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టులో అతడు కూడా సభ్యుడు. సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఇప్పుడు మళ్లీ టెస్టు జట్టులోకి వచ్చాడు. బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టుకు అతను జట్టులో సభ్యుడిగా ఉన్నాడు. పంత్ తన చివరి టెస్టును 2022లో బంగ్లాదేశ్‌తో ఆడాడు. రిషబ్ పంత్ గురించి సౌరవ్ గంగూలీ మాట్లాడుతూ, 'భారత్‌లోని అత్యుత్తమ టెస్టు బ్యాట్స్‌మెన్‌లలో రిషబ్‌ను నేను ఒకరిగా భావిస్తున్నాను. అతను తిరిగి జట్టులోకి వచ్చినందుకు నేను ఆశ్చర్యపోను. అయితే, అతను టెస్టుల్లో భారత్‌కు ఆడటం కొనసాగించాలి అంటూ చెప్పుకొచ్చాడు. ఇంకా ఇలాగే రాణిస్తే టెస్టుల్లో ఆల్ టైమ్ గ్రేట్ ప్లేయర్ అవుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. నా అభిప్రాయం ప్రకారం, అతను పొట్టి ఫార్మాట్లలో మెరుగవ్వాలి. అతనికి ఉన్న ప్రతిభతో, కాలక్రమేణా అతను అత్యుత్తమంగా మారుతాడని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను అని గంగూలీ తేల్చేశాడు. షమీ ఫిట్‌నెస్‌పైనా గంగూలీ మాట్లాడాడు. చీలమండ ఆపరేషన్ కారణంగా అతను జట్టుకు దూరంగా ఉన్నాడు.



షమీ గురించి గంగూలీ మాట్లాడుతూ.. ఈ ఏడాది చివర్లో జరగనున్న ఆస్ట్రేలియా పర్యటనలోపు ఫాస్ట్ బౌలర్ పూర్తి ఫిట్‌గా ఉంటాడని నాకు నమ్మకం ఉందని తెలిపాడు. ప్రస్తుతం భారత్ బౌలింగ్ ఎటాక్ చాలా బాగుంది. నేను ఆస్ట్రేలియా పర్యటన కోసం ఎదురుచూస్తున్నాను. జట్టుకు అసలైన పరీక్ష అక్కడే ఉంటుంది. ఆ తర్వాత జట్టు జులైలో ఇంగ్లాండ్‌లో పర్యటించాల్సి ఉంది. ఈ రెండు పర్యటనలు భారతదేశానికి చాలా ముఖ్యమైనవి. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ ఉనికితో పాటు షమీ తిరిగి రావడం భారత ఫాస్ట్ బౌలింగ్ దాడిని మరింత బలోపేతం చేస్తుందని గంగూలీ ఉద్ఘాటించాడు.

## భారత్‌కు ముచ్చెమటలు పట్టిస్తానంటూ సిగ్నల్



టీం ఇండియా, బంగ్లాదేశ్ మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ సెప్టెంబర్ 19న జరగనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ టీమిండియాను ప్రకటించింది. పాకిస్థాన్ చేతిలో ఓడిన తర్వాత బంగ్లాదేశ్ జట్టులో ఆత్మవిశ్వాసం పెరిగింది. పాకిస్థాన్‌ను వెన్నుపోటు పొడిచిన బంగ్లాదేశ్ బౌలర్ భారత జట్టుపై కీలక ప్రకటన చేశాడు. పాకిస్థాన్‌తో జరిగిన టెస్టు సిరీస్‌ను బంగ్లాదేశ్ 2-0తో కైవసం చేసుకుంది. ఈ విజయంలో 21 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసి అందరికీ షాక్ ఇచ్చాడు. పాకిస్థాన్‌తో జరిగిన రెండో టెస్టు మ్యాచ్‌లో 44 పరుగులిచ్చి 4 వికెట్లు పడగొట్టాడు. రెండో టెస్టులో పాకిస్థాన్‌ను ఓడించడంలో యువ బౌలర్ నహిద్ రానా కీలక పాత్ర పోషించాడు. భారత్‌తో సిరీస్‌కు బాగానే సిద్ధమయ్యాం. సాధన బాగానే ప్రారంభించాం. భారత జట్టు చాలా బాగుందని, అయితే బాగా ఆడే జట్టు గెలుస్తుందని నహిద్ రానా అన్నాడు. నేను స్పెషల్‌గా ఓ వేగాన్ని సెట్ చేయలేదు. జట్టు వ్యూహాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నాను. నేను ఫలానా బౌలర్‌ని అనుసరించను. అందరి నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటున్నాను. బంగ్లాదేశ్‌తో టెస్టుకు టీమిండియా జట్టు:- రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ , కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాష్ దీప్, జస్ప్రీత్ బుమ్రా, యష్ దయాల్.

## టీమిండియా వైస్ కెప్టెన్‌గా బుమ్రా?



జస్ప్రీత్ బుమ్రా స్థాయి ఏమాత్రం తగ్గలేదు లేదా అతని పాత్రకు ఎటువంటి ఢోకా లేదు. గతంలో లాగానే భారత జట్టు బౌలింగ్ విభాగానికి అధిపతి. ఏళ్ల తరబడి చేస్తున్న పని భవిష్యత్తులో కూడా చేయాల్సిందే. ప్రాణాంతకమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించడమే ఈ టాస్క్. వైస్ కెప్టెన్సీ ఈ లక్ష్యానికి అడ్డుగా ఉండదు. అంటే, బుమ్రా వైస్ కెప్టెన్‌గా కొనసాగినా, చేయకపోయినా అతని పని మారదు. బుమ్రాకు 31 ఏళ్లు నిండబోతున్నాయి. 2-3 సంవత్సరాలు హాయిగా ఆడతాడు. కానీ, రాబోయే 2-3 సంవత్సరాలలో మీరు అతను ప్రతి మ్యాచ్ ఆడటం చూడలేరు. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి పెట్టనున్నాడు. దీనికంటే ముఖ్యమైనది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్. వచ్చే ఏడాది జూన్‌లో లార్డ్స్‌లో ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తొలి రెండు ఫైనల్స్‌కు చేరిన తర్వాత కూడా భారత జట్టు విజయ కల నెరవేరలేదు. ఆ తర్వాత 2026లో టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. జస్ప్రీత్ బుమ్రా ఈ పెద్ద మ్యాచ్‌ల కోసం ఫిట్‌గా, తాజాగా ఉండటం చాలా ముఖ్యం. అందుకే అతను అన్ని మ్యాచ్‌లు ఆడుతూ కనిపించడు. అతను అన్ని మ్యాచ్‌లు ఆడనప్పుడు వైస్ కెప్టెన్సీ బాధ్యత ఎందుకు తీసుకోవాలి? జస్ప్రీత్ బుమ్రా వైస్ కెప్టెన్ పాత్ర కంటే ఎక్కువ. అతను ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత ప్రాణాంతకమైన బౌలర్‌గా పేరుగాంచాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత నంబర్‌వన్ ఫాస్ట్ బౌలర్. ఓవరాల్‌గా చూసినా.. అతని కంటే ఆస్ట్రేలియా ఆటగాడు జోష్ హేజిల్ వుడ్ మాత్రమే ముందున్నాడు. కాకపోతే బుమ్రాదే ఆధిపత్యం. ఈ జాబితాలో ఆర్ అశ్విన్ నంబర్ వన్ అని తెలిసిందే. బుమ్రా మూడో స్థానంలో ఉన్నాడు. బూమ్రాకు, హాజిల్‌వుడ్‌కి ఒకే రేటింగ్ పాయింట్ ఉంది. ఈ విషయం రోహిత్ శర్మకు తెలుసు. బుమ్రా ఉండటం ఎంత గొప్ప బలమో వారికి తెలుసు. అందుకే ఏ ఫార్మాట్‌లో ఉన్నా రోహిత్ శర్మ గుడ్డిగా నమ్ముతాడు. రోహిత్ శర్మ బుమ్రాకు కొంత బాధ్యతను అప్పగించడం చాలాసార్లు చూడొచ్చు. అతను దానికి అనుగుణంగా నడుచుకున్నాడు.

## దులీప్ ట్రోఫీలో కొత్త ప్లేయర్లు !



దేశవాలీ క్రికెట్ టోర్నీ దులీప్ ట్రోఫీ 2024 రెండో రౌండ్ మ్యాచులు సెప్టెంబర్ 12 నుంచి ప్రారంభం కానున్నాయి. అయితే.. రోహిత్ శర్మ కెప్టెన్సీలో బంగ్లాదేశ్‌తో జరిగే తొలి టెస్టుకు 16 మంది సభ్యులతో కూడిన జట్టును బీసీసీఐ ప్రకటించింది. కాగా, ప్రస్తుతం దులీప్ ట్రోఫీలో ఆడుతూ%ొ%.. బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు ఎంపికైన ఆటగాళ్లు తమ తమ జట్లను వీడనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా ఆటగాళ్ల స్థానాల్లో మరికొందరు ప్లేయర్లను బీసీసీఐ ఎంపిక చేసింది. ఇండియా-ఏ జట్టు : మయాంక్ అగర్వాల్ (కెప్టెన్), రియాన్ పరాగ్, తిలక్ వర్మ, శివమ్ దూబే, తనుష్ కొటియన్, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్, కుమార్ కుషాగ్రా, శాశ్వత్ రావత్, ప్రథమ్ సింగ్, అక్షయ్ వాడ్కర్, ఎస్కే రషీద్, ఆకిబ్ ఖాన్. ఇండియా-బి జట్టు : అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), సర్ఫరాజ్ ఖాన్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, నవదీప్ సైనీ, ముఖేష్ కుమార్, రాహుల్ చాహర్, ఆర్ సాయి కిషోర్, మోహిత్ అవస్థి, ఎన్ జగదీశన్ (వికెట్ కీపర్), సుయాష్ ప్రభుదేస్ సింగ్, హిమాన్షు మంత్రి (వికెట్ కీపర్). ఇండియా-సి జట్టు : రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటిదార్, అభిషేక్ పోరెల్, సూర్యకుమార్ యాదవ్, ఇంద్రజిత్, హృతిక్ షోకీన్, మానవ్ సుతార్, గౌరవ్ యాదవ్, వైషాక్ విజయ్‌కుమార్, అన్షుల్ ఖాంబోజ్, హిమాన్షు చౌహాన్, మయాంక్ మార్కండే, ఆర్యన్, సందీప్ వారియర్. ఇండియా-డి జట్టు : శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), అథర్వ తైడే, యష్ దూబే, దేవదత్ పడిక్కల్, రికీ భుయ్, సరాంశ్ జైన్, అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య ఠాకరే, హర్షిత్ రాణా, ఆకాష్ సేన్‌గుప్తా, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), సౌరబ్ కుమార్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), నిశాంత్ సింధు, విద్వాత్ కవేరప్ప.

## వినేశ్ ఫొగాట్ సంచలన ఆరోపణలు



100 గ్రాముల అధిక బరువును తగ్గించుకునేందుకు ఆమె అనేక ప్రయత్నాలు చేసింది. స్టీమ్ బాత్ చేసింది. రాత్రి మొత్తం జాగింగ్ చేసింది. ఆహారం కూడా మానేసింది. శరీరం నుంచి కొంతమేరకు రక్తాన్ని తొలగించుకుంది. జుట్టు కత్తిరించుకుంది. పొడవు పెరిగిన గోర్లను కూడా తొలగించుకుంది. అయినప్పటికీ ఆమె బరువు తగ్గలేదు. దీంతో బరువెక్కిన గుండెతో ఇంటి ముఖం పట్టాల్సి వచ్చింది. ఆ సమయంలో భారత ఒలంపిక్ సంఘం అధ్యక్షురాలు పి.టి.ఉష వినేశ్‌ను పరామర్శించారు. ఆస్పత్రిలో ఆమెను పలకరించారు. దీనికి సంబంధించిన ఫోటోను ఆమె సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.. ఫైనల్ పోటీలకు అర్హత సాధించలేకపోవడంతో వినేశ్ ఫొగాట్ సోషల్ మీడియాలో సుదీర్ఘమైన పోస్ట్ పెట్టారు. తను ఇంకా పోటీ పడలేదని పేర్కొన్నారు. కుస్తీ ఆటకు వీడ్కోలు పలుకుతున్నట్టు ప్రకటించారు. అప్పట్లో ఆమెకు దేశవ్యాప్తంగా సంఘీభావం లభించింది. ప్రముఖులు ఆమెకు మద్దతు పలికారు.. ఆ తర్వాత ఆమె ఆర్బిట్రేషన్‌లో దావా వేశారు. కనీసం తనకు రజత పతకమైనా ఇవ్వాలని అందులో కోరారు. సుదీర్ఘ విచారణ తర్వాత ఆ కేసును ఆర్బిట్రేషన్ కోర్టు కొట్టేసింది. దీంతో పతకం లేకుండానే వినేశ్ ఫొగాట్ ఖాళీ చేతులతో దేశానికి తిరిగి రావాల్సి వచ్చింది. ఆమె వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యుడు ఘన స్వాగతం పలికారు. ఢిల్లీ విమానాశ్రయం నుంచి ఆమె ఇంటి వరకు ర్యాలీలో పాల్గొన్నారు. అయితే అప్పట్లోనే జాతీయ మీడియాలో ఈ విషయంపై విశేషమైన కథనాలు ప్రసారమయ్యాయి. తనకు ఫైనల్ పోటీలలో ఆడే అవకాశ రాకపోయినప్పటికీ వినేశ్ ఫొగాట్ ఆ విషయం గురించి ఇంతవరకు స్పందించలేదు. అయితే ఇప్పుడు వినేశ్ ఫొగాట్ ఆ విషయంపై మాట్లాడింది. సంచలన విషయాలను వెల్లడించింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి రెండు జట్లు ఔట్..



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం ఎనిమిది జట్లు నిర్ధారించబడ్డాయి. అయితే భారత జట్టు పాకిస్థాన్‌లో ఆడుతుందా లేదా అనే సందేహం ఇంకా ఉంది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చేందుకు పాకిస్థాన్ పూర్తి స్థాయిలో సన్నాహాలు చేసింది. అయితే, పాకిస్థాన్‌లో ఉగ్రవాదం కారణంగా భారత జట్టు చాలా ఏళ్లుగా పాకిస్థాన్‌తో మ్యాచ్‌లు ఆడలేదు. పాకిస్థాన్‌కు కూడా వెళ్లలేదు. అయితే, ఈ ఎనిమిది జట్లలో ఆరు ప్రపంచకప్‌లు గెలిచిన జట్లు రెండు లేకపోవడం గమనార్హం. ఇలా ఎందుకు జరిగిందోనని చాలా మంది ఆశ్చర్యపోతున్నారు. ఈ జట్లు ఏవో కాదు.. వెస్టిండీస్, శ్రీలంక జట్లు. ఈ రెండు జట్లు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించలేదు. ఒకవేళ భారత జట్టు పాకిస్థాన్‌కు వెళ్లకపోయినా, టోర్నీని హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించకపోయినా.. శ్రీలంకకు అవకాశం దక్కుతుంది. అయితే ప్రస్తుతం అనర్హులుగా ఉన్న ఈ రెండు జట్లకు ఐసీసీ నిబంధన కలిసి వచ్చే అవకాశం ఉంది. %వాణ×% ప్రపంచ కప్ 2023 టోర్నమెంట్‌లో టాప్ 8లో స్థానం సంపాదించడం తప్పనిసరి. కానీ, ఈ రెండు జట్లు టాప్ 8లో లేవు. శ్రీలంక పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉండగా, వెస్టిండీస్ జట్టు 2023 వన్డే ప్రపంచకప్‌నకు అర్హత సాధించలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి శ్రీలంక జట్టు తొలిసారి నిష్క్రమించింది. గత సీజన్‌లో కూడా వెస్టిండీస్ జట్టు అర్హత సాధించలేదు. అయితే, ఈ టోర్నీలో ఆఫ్ఘనిస్థాన్ జట్టు తొలిసారి ఆడనుంది. వన్డే ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఆరో స్థానంలో నిలిచింది. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆఫ్ఘనిస్థాన్‌కు చోటు దక్కింది. సౌతాఫ్రికా తొలిసారి ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. 1998లో వెస్టిండీస్‌ను ఓడించి విజయం సాధించింది. ఆ తర్వాత 2000లో న్యూజిలాండ్, 2002లో శ్రీలంక-భారత్, 2004లో వెస్టిండీస్, 2006-2009లో ఆస్ట్రేలియా, 2013లో భారత్, 2017లో పాకిస్థాన్ టైటిల్ గెలిచాయి. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించాయి. ఫిబ్రవరి 19న టోర్నీ ప్రారంభం కానుంది. భారత్ గ్రూప్‌లో పాకిస్థాన్, బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు కూడా ఉన్నాయి. తొలి మ్యాచ్ భారత్, బంగ్లాదేశ్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 20న జరగనుంది. కాబట్టి, మార్చి 1న ఇండియా పాకిస్థాన్ మ్యాచ్ జరగనుంది.

## దులీప్ ట్రోఫీ ఆడనున్న సర్ఫరాజ్ ఖాన్..



సెప్టెంబర్ 19 నుంచి భారత్, బంగ్లాదేశ్ మధ్య రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఇందుకోసం బీసీసీఐ జట్టును కూడా ప్రకటించింది. ఇంగ్లండ్‌పై అరంగేట్రం చేసిన సర్ఫరాజ్ ఖాన్‌కు కూడా 16 మంది సభ్యుల జట్టులో అవకాశం కల్పించారు. నివేదిక ప్రకారం, జట్టులో ఎంపిక ఉన్నప్పటికీ, సర్ఫరాజ్ దులీప్ ట్రోఫీ రెండవ రౌండ్‌లో ఆడటం కనిపిస్తుంది. సర్ఫరాజ్ ఖాన్ కూడా రెండో రౌండ్‌లో భాగమయ్యాడు. అతను సెప్టెంబర్ 12 నుంచి 15 వరకు ఇండియా బి తరపున మ్యాచ్‌లు ఆడబోతున్నాడు. బీసీసీఐ సెప్టెంబర్ 13 నుంచి చెన్నైలో క్యాంప్‌ను నిర్వహించనుందని, ఎంపికైన ఆటగాళ్లందరూ హాజరు కావాలని కోరింది. దులీప్ ట్రోఫీ రెండో రౌండ్‌లో ఆడడం వల్ల, అతను అందులో కూడా భాగం కాలేదు. దులీప్ ట్రోఫీ తొలి రౌండ్‌లో బెంగళూరులో ఇండియా ఎ, ఇండియా బి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో సర్ఫరాజ్ ఇండియా బి తరపున ఆడాడు. అతని జట్టు 76 పరుగుల తేడాతో శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని ఇండియా ఎని ఓడించింది. ఈ మ్యాచ్‌లో సర్ఫరాజ్ మొత్తం 55 పరుగులు చేశాడు. సర్ఫరాజ్ తొలి ఇన్నింగ్స్‌లో 35 బంతుల్లో 9 పరుగులు చేసి అవేశ్ ఖాన్‌కు బలి అయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో 36 బంతుల్లోనే 46 పరుగులు చేశాడు. ఇప్పుడు అతని జట్టు రెండో రౌండ్‌లో ఇండియా సితో తలపడనుంది. బంగ్లాదేశ్‌పై బరిలోకి దిగే భారత జట్టులో ఎవరుంటారోనని పెద్ద చర్చ మొదలైంది. ముఖ్యంగా సర్ఫరాజ్ ఖాన్, కేఎల్ రాహుల్ గురించి చర్చ జరుగుతోంది. మీడియా కథనాల ప్రకారం, తొలి టెస్టు మ్యాచ్‌లో సర్ఫరాజ్ స్థానంలో రాహుల్‌కు అవకాశం ఇవ్వనున్నారు. వాస్తవానికి ఈ ఏడాది చివర్లో ఆస్ట్రేలియాతో టీం ఇండియా 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది. కేఎల్ రాహుల్‌కు విదేశీ పిచ్‌లపై ఆడిన అనుభవం ఉంది. విదేశీ గడ్డపై కూడా మంచి ప్రదర్శన కనబరిచాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో అద్భుత సెంచరీ సాధించాడు. గాయపడక ముందు, అతను హైదరాబాద్‌లో తన చివరి టెస్టులో 86 పరుగులు చేశాడు.


తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# తమన్నా.. రెండుసార్లు హార్ట్ బ్రేక్

కొన్నేళ్ల ముందు వరకు తమన్నా భాటియాకు సంబంధించి ఎఫైర్లు, బ్రేకప్ వార్తలేమీ వచ్చేవి కావు. ఆమె సౌత్ ఇండియన్ హీరోయిన్ ట్యాగ్‌తో కొనసాగినంత కాలం ఆ చర్చలే లేవు.కానీ ఇక్కడ కెరీర్ ఊపు తగ్గాక బాలీవుడ్‌కు వెళ్లి అక్కడ ఎక్కువ సినిమాలు, సిరీస్‌లు చేయడం మొదలయ్యాక ఈ తరహా వార్తలు ఊపందుకున్నాయి.బాలీవుడ్ హీరోయిన్ల గురించి ఇలాంటి చర్చలు ఎప్పుడూ ఉండేవే. తమన్నా కూడా ఆ కోవలోకే చేరింది. విజయ్ వర్మ అనే నటుడితో ఆమె రిలేషన్‌షిప్‌లోకి వెళ్లిన విషక్షం వెలుగులోకి వచ్చింది. ఐతే ఇదంతా తాము కలిసి నటిస్తున్న వెబ్ సిరీస్ కోసం చేసిన స్టంట్ అనే చర్చ కూడా జరిగింది.కానీ ఆ సిరీస్ రిలీజయ్యాక కూడా తమన్నా, విజయ్ కలిసే కనిపిస్తున్నారు. ఈ క్రమంలో తమన్నా తన రిలేషన్‌షిప్స్ గురించి మాట్లాడుతూ.. ఇప్పటికే తాను రెండుసార్లు ప్రేమలో విఫలమైనట్లు ఓ ఇంటర్వ్యూలో చెప్పడం గమనార్హం. ‘‘ఇప్పటి వరకు నా గుండె రెండుసార్లు ముక్కలైంది. ఆ రెండు సందర్భాల్లోనూ నాకెంతో బాధగా అనిపించింది. టీనేజీలో ఉన్నపుడు తొలిసారి ప్రేమలో దెబ్బ తిన్నాను. ఒక వ్యక్తి కోసం మనకు నచ్చిన జీవితాన్ని వదులుకోవడం నాకు నచ్చలేదు. జీవితంలో ఏదో సాధించాలని, కొత్త విషయాలు అన్వేషించాలని నా భావన. ఆ కారణంతోనే ఆ బంధం నిలబడలేదు. ఆ తర్వాత కొన్నేళ్లకు మరో వ్యక్తితో రిలేషన్‌షిప్‌లో ఉన్నా. కానీ అతను కూడా నాకు సెట్ కాడనిపించింది. ప్రతి చిన్న విషయానికీ అబద్ధం చెప్పేవాళ్లంటే నాకు ఇష్టం ఉ:డదు. అతను ఆ కోవకు చెందిన వాడే. అలాంటి వ్యక్తితో బంధం కొనసాగిస్తే ప్రమాదం అని అర్థమై దాన్ని ముగించేశా. అలా రెండుసార్లు నా హృదయం పగిలింది’’ అని తమన్నా చెప్పింది. ఐతే విఫలమైన పాత బంధాల గురించి చెప్పిందే కానీ.. ఇప్పుడు కొత్తగా విజయ్ వర్మతో రిలేషన్‌షిప్ గురించి మాత్రం తమన్నా ఏమీ మాట్లాడలేదు.



# ఈ టాక్‌తో ఆ వసూళ్లు.. నమ్మొచ్చా?

విజయ్ కొత్త సినిమా ‘ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం’ను తెలుగు ప్రేక్షకులు పూర్తిగా తిరస్కరించారు. విడుదలకు ముందే సరైన బజ్ తెచ్చుకోని ఈ చిత్రం.. బ్యాడ్ టాక్ కారణంతో తొలి రోజే సరైన వసూళ్లు రాబట్టలేకపోయింది. చెప్పుకోదగ్గ స్థాయిలో రిలీజైన తమిళ వెర్షన్‌తో కలిపినా తెలుగు రాష్ట్రాల్లో వచ్చిన వసూళ్లు రూ.3 కోట్ల లోపే. తొలి రోజు కాబట్టి ఆ మాత్రం వసూళ్లయినా వచ్చాయి. తర్వాతి రోజు నుంచి పరిస్థితి ఘోరంగా తయారైంది. శనివారం వినాయక చవితి, తర్వాతి రోజు ఆదివారం సెలవులను కూడా ఈ సినిమా ఉపయోగించుకోలేకపోయింది. ‘గోట్’ను తెలుగులో రిలీజ్ చేసిన మైత్రీ సంస్థకు గట్టి ఎదురు దెబ్బే తగిలింది. ‘గోట్’ మూవీ కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా సరిగా ఆడలేదు. ఉత్తరాదిన అయితే ఈ సినిమాను అస్సలు పట్టించుకోలేదు. యుఎస్‌లో తమిళ వెర్షన్ మాత్రమే బాగా ఆడింది. ఇక మిగిలింది తమిళనాడు వసూళ్లు మాత్రమే. ఐతే తమిళనాట ఉన్న మొత్తం థియేటర్లు వెయ్యి లోపే. అక్కడ ఎంత పెద్ద సినిమా అయినా ఆరేడొందల థియేటర్లలో రిలీజవుతుతందంతే. కాబట్టి తెలుగులో మాదిరి వీకెండ్లో భారీ వసూళ్లు వచ్చే అవకాశం ఉండదు. అయినా సరే.. ‘గోట్’ వసూళ్ల గురించి తమిళ ట్రేడ్ పండిట్లు ఇస్తున్న అప్‌డేట్స్ షాకింగ్‌గా ఉన్నాయి.తొలి రోజే వంద కోట్లు దాటేసిందన్నారు. ఇప్పుడు ఐదు రోజులకే రూ.300 కోట్ల మార్కును దాటేసినట్లు గొప్పలు పోతున్నారు. విజయ్ బాక్సాఫీస్ స్టామినా గురించి కొనియాడుతున్నారు. కానీ ఈ సినిమాకు వచ్చిన టాక్‌కు, వసూళ్లకు అసలు పొంతన కుదరడం లేదు. తమిళంలో సినిమా బెటర్‌గా పెర్ఫామ్ చేస్తుండొచ్చు కానీ.. మరీ ఐదు రోజులకే 300 కోట్లు అన్నది అతిశయోక్తిలాగే అనిపిస్తోంది.




# కన్నప్ప ఎదురుచూపులు ఎప్పటిదాకా



మంచు విష్ణు ప్యాన్ ఇండియా మూవీ కన్నప్ప విడుదల తేదీ ఇంకా ఖరారు చేయలేదు. డిసెంబరని ఆ మధ్య ట్వీట్ వేశారు కానీ అందులో డేట్ పేర్కొనలేదు. రెండు అంశాల మీద ఈ సినిమా రిలీజ్ డేట్ ఆధారపడి ఉంది. మొదటిది పుష్ప 2 ది రూల్ కనక ఏదైనా అనివార్య కారణాల వల్ల డిసెంబర్ 6 వదులుకునే పక్షంలో దాన్ని లాక్ చేసుకోవడం. కానీ సుకుమార్ టీమ్ ఆ ఛాన్స్ ఇచ్చేలా లేదు. ఇంకొంత భాగం షూటింగ్ పెండింగ్ ఉన్నప్పటికీ శరవవేగంగా పనులు జరుగుతున్నాయి. బాలన్స్ ఉన్న స్పెషల్ సాంగ్ ని వచ్చే నెల పూర్తి చేసి నవంబర్ రెండో వారంకల్లా ఫస్ట్ కాపీ సిద్ధం చేసే టార్గెట్ పెట్టుకున్నారు.రెండోది గేమ్ ఛేంజర్ వస్తుందా రాదానే అనుమానం. దిల్ రాజు పదే పదే డిసెంబరని అంటున్నారు కానీ అందరికీ తెలిసిపోయిన 20 డేటుని అఫీషియల్ చేయడం లేదు. ఒకవేళ ఇది కూడా కన్ఫర్మ్ అయితే కన్నప్ప రామ్ చరణ్, బన్నీ ఎవరితో తలపడినా రిస్క్ అవుతుంది. ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ లాంటి స్టార్ క్యామియోలు ఎన్నుయినా ఉండొచ్చు కానీ కన్నప్ప సోలోగా విష్ణు భుజాల మీద నడిచే సినిమా. అతిథి పాత్రలు వాళ్ళు చేశారని ఓవర్ కాన్ఫిడెంట్ గా వెళ్ళలేరు. పైగా ముఫాసా లయన్ కింగ్, విడుదల పార్ట్ 2, బేబీ జాన్ లు రేసులో ఉన్నాయి. బయట మార్కెట్లలో వీటితో ఇబ్బంది ఉంటుంది. సో కన్నప్పకు వెయిట్ అండ్ సి సూత్రాన్ని పాటించడం తప్ప వేరే మార్గం లేదు. సెప్టెంబర్ అయిపోవస్తోంది. అక్టోబర్ దసరా ఛాన్స్ మిస్సయిపోయింది. రజనీకాంత్, గోపీచంద్, సుహాస్ కర్చీఫ్ వేసేశారు.

# మహేష్ బ్రాండ్ పవర్ అలాంటిది

సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రభావం ప్రేక్షకుల్లో ఏ స్థాయిలో ఉంటుందో కొత్తగా చెప్పనక్కర్లేదు. కానీ కోట్లాది పారితోషికాలు ఇచ్చి బ్రాండ్ అంబాసడర్ గా నియమించుకుని యాడ్స్ చేసే సంస్థలు ఏ మేరకు లాభాలు గడిస్తాయోననే సందేహం సామాన్యుల్లో ఉండటం సహజం.ఎందుకంటే సినిమా వేరు, వ్యాపారం వేరు. ఒక హీరో చెప్పినంత మాత్రాన గుడ్డిగా ఏదైనా వస్తువు లేదా సేవలు కొనుగోలు చేసే కస్టమర్లు ఉండొచ్చు, ఉండకపోవచ్చు. కేవలం ఒక సెలబ్రిటీనే మొత్తం మార్చేస్తాడని గ్యారెంటీ లేదు. అయినా కూడా మహేష్ బాబు ఈ విషయంలో తన ప్రత్యేకతను నిలబెట్టుకున్నాడనే దానికి ఈ ఉదాహరణ చాలు. ఆన్ లైన్ బస్సు టికెట్లు అమ్మే యాప్ అభి బస్ గురించి అందరికీ తెలిసిందే. అయితే ఈ కంపెనీ మొదలైన తొలినాళ్ళలో అంతగా స్పందన ఉండేది కాదు. దీంతో కేవలం మార్కెటింగ్ చేస్తే సరిపోదని, ఏదైనా పెద్దగా ఆలోచించాలని భావించి ఒక నెంబర్ వన్ హీరో ద్వారా అయితే ప్రజలకు త్వరగా తమ గురించి తెలుస్తుందని 2016లో మహేష్ బాబుతో ఒప్పందం చేసుకున్నారు. అప్పటిదాకా రోజుకు 3 వేల టికెట్లు అమ్ముడుపోయే పరిస్థితి నుంచి ఏడాది తిరిగేలోపు రోజుకు 20 వేల టికెట్లకు పైగా అమ్ముకునే రేంజ్ కు చేరుకుంది. కామన్



మ్యాన్ కూడా సులభంగా గుర్తుపట్టేలా మహేష్ అభిబస్ ని చేరువ చేశాడు. ఇదంతా స్వయంగా అభిబస్ వ్యవస్థాపకుడైన సుధాకర్ రెడ్డి చిర్ర ఒక ఇంటర్వ్యూలో వెల్లడించడంతో బయటికి వచ్చింది.

# ఆమిర్ ఖాన్ కఠిన నిర్ణయం

ఆమిర్ ఖాన్ కొన్నేళ్ల ముందు వరకు ఇండియన్ సినిమాను ఏలిన హీరో. ‘లగాన్’ దగ్గర్నుంచి తన రేంజే మారిపోయింది. ఆ మూవీతో ఇండస్ట్రీ హిట్ కొట్టిన మిస్టర్ పర్ఫెక్షనిస్ట్..ఆ తర్వాత రంగ్ దె బసంతి, 3 ఇడియట్స్, పీకే, దంగల్ లాంటి భారీ బ్లాక్ బస్టర్లు అందుకున్నాడు. ఆమిర్ సినిమా వస్తోందంటే భాషా భేదం లేకుండా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల ప్రేక్షకులూ థియేటర్లకు వెళ్లిపోయేవారు. ఐతే ఆమిర్ కెరీర్లో ఫ్లాపులు లేవని కాదు కానీ.. ‘లాల్ సింగ్ చడ్డా’ మాత్రం ఆయనకు దారుణమైన అనుభవాన్ని మిగిల్చింది. హాలీవుడ్ మూవీ ‘ఫారెస్ట్ గంప్’కు రీమేక్‌గా తెరకెక్కిన ఈ చిత్రం.. విడుదలకు ముందే డిజాస్టర్ ఫీల్స్ ఇచ్చింది ఆడియన్స్‌కు. ఆ సమయంలో వేరే వివాదాలు కూడా తోడై ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర చేదు అనుభవాన్ని ఎదుర్కొంది. ఆమిర్ కెరీర్లోనే అతి పెద్ద డిజాస్టర్‌గా నిలిచింది. దీంతో ఆమిర్ ఖాన్ కొంత కాలం సినిమాలే ఆపేసిన పరిస్థితి. ఐతే ప్రస్తుతం తన ప్రొడక్షన్లో ఓ సినిమ్మను ప్రొడ్యూస్ చేస్తున్న ఆమిర్.. నటుడిగానూ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నారు. ఈ క్రమంలో ఆమిర్ ఓ ఆశ్చర్యకర నిర్ణయం తీసుకున్నారు. తన సినిమాలకు విడుదలకు ముందే డిజిటల్ డీల్స్ చేసుకోకూడదన్నదే ఆ నిర్ణయం.అంతే కాదు.. రిలీజ్ తర్వాత కూడా వెంటనే ఒప్పందం కుదుర్చుకోరట. థియేటర్లలో ఎన్ని రోజులు ఆడితే అన్ని రోజులు ఆడనిచ్చి ఆ తర్వాతే డిజిటల్ హక్కుల అమ్మకం సంగతి చూడాలని ఆమిర్ డిసైడయ్యాడట. కరోనా దగ్గర్నుంచి ఓటీటీల విప్లవం మొదలై.. ఆ ప్రభావం థియేటర్ల మీద గట్టిగానే పడింది. విడుదలైన కొన్ని వారాలకే ఓటీటీలో సినిమాలు రిలీజైపోతుండడంతో జనం థియేటర్లకు రావడం తగ్గిపోతోంది.



Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com